సూర్య నేటి దినపత్రిక
ఆదివారం 25 ఫిబ్రవరి 2024 పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

గుంటూరు జిల్లాలో..

# నాలుగు స్థానాలకు టీడీపీ అభ్యర్థులు ఖరారు



- మంగళగిరి బరిలో లోకేష్
- తెనాలిలో జనసేన నుంచి నాదెండ్ల పోటీ
- పొన్నూరు ధూళిపాళ్లకే..
- ప్రత్తిపాడు నుంచి మాజీ ఐఏఎస్ పోటీ
- తాడికొండ నుంచి తెనాలి శ్రావణ్ కుమార్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు పార్లమెంటు పరిధిలో అసెంబ్లీకి పోటీ చేసే తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థులను ఆ పార్టీ అధినేతలు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్. శనివారం ప్రకటించారు. మిగతా 2లో...

## తెలుగుదేశం - జనసేన తొలిజాబితాలో 99 మంది విద్యావంతులే..

వివరాలు 3లో

## గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

■ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

వివరాలు 3లో

ఏ క్షణాన్న ఎన్నికలు నిర్వహించిన

# సంసిద్ధంగా ఉండాలి

- నిష్పక్షపాతంగా, నిజాయితీగా విధులు నిర్వర్తించాలి
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మనదే..
- నియమావళి సమర్థవంతంగా అమలుపరచాలి
- జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భారతీయ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ నిష్పక్షపాతంగా, నిజాయితీగా విధులు నిర్వర్తించాలి అని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు-2024 ను సమర్థవంతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనీ, మిగతా 2లో...

గత ప్రభుత్వంలో ప్రారంభించిన నిర్మాణాలు

# పట్టించుకోని ఇప్పటి ప్రభుత్వం

- పులిగడ్డ సివారు రేగుళ్ళంక నిర్మాణం కొనసాగించని నేటి ప్రభుత్వం
- గత ప్రభుత్వ హయాంలో 2016 లో 1.10 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన మండలి



శంకుస్థాపన చేసిన ప్రాంతం

- వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నాటి పంచాయితీ రాజ్ మంత్రి అయ్యన్న
- పిల్లర్ల దశలోనే నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులు 2లో..
- వంతెన నిర్మాణం చేపట్టాలని పోరాటాలు చేసిన ఆ నాటి ప్రతిపక్ష పార్టీ నాయకులు

# ఏ క్షణాన్న ఎన్నికలు నిర్వహించిన సంసిద్ధంగా ఉండాలి



(మొదటిపేజీ తరువాయి)

ఏ సమయాన ఎన్నికల నిర్వహించినప్పటికీ జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండాలనే ఆలోచనతో తపసిపూడి పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజులపాటు మొత్తం 300 మంది పోలీస్ అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి హాజరై పోలీస్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేసి ఎన్నికల సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను గూర్చి తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులలో ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికలంటే ఎంతో ప్రతిష్టతో కూడుకున్నది, అలాంటి ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత మనదేనని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పరచడంలో, శాంతిభద్రతలను పరిరక్షించడంలో ఎలాంటి వెనకడుగు వేయవద్దని తెలిపారు. గత ఎన్నికలలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని దానికి తగిన విధంగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకొని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘాను ఏర్పరచాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిని గుర్తించి వారిని వల్నరాబిలిటీ మ్యాపింగ్ లో చేర్చాలి. అసాంఘిక శక్తులను అరికట్టి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విజయవంతంగా ముగిసేలా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్క పోలీస్ అధికారులపై ఉన్నదన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిడిలకు, ప్రలోభాలకు లొంగకుండా నైతిక విలువలను పాటిస్తూ నిష్పక్షపాతంగా నిజాయితీగా విధులు నిర్వర్తించి భారత ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా నేర చరిత్ర కలిగిన వారిపై, అలవాటు పడిన నేరస్తులపై, డిసి/హెచ్ఎస్ షీట్స్, రౌడీ షీట్స్ ఉన్న వారి కదలికలను నిరంతరం పరిశీలించాలన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణా నిలువరించడానికి చెక్ పోస్ట్ లను బలోపేతం చేయాలి. ప్రజలను ప్రలోభాలకు గురికాకుండా చూడవలసిన బాధ్యత మనపై ఉన్నది. అలాగే నగదు, విలువైన వస్తువులు,మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, అక్రమ మద్యం, నాటుసారా, వంటి వాటిని జిల్లాలో ప్రవేశించకుండా వాహన తనిఖీలు కట్టుదిట్టం చేయాలని తెలిపారు. డిటిసి డిఎస్పి రమేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజాశాంతిని కాపాడడంలో పోలీస్ యొక్క పాత్ర కీలకమైనదని ఈ ఎన్నికలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరం బాధ్యతగా ఉండాలని తెలిపారు. ఏ చిన్న నిర్లక్ష్యం వహించిన దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తప్పక అనుసరించాలని తెలిపారు.

# గత ప్రభుత్వంలో ప్రారంభించిన నిర్మాణాలు పట్టించుకోని ఇప్పటి ప్రభుత్వం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ సివారు రేగుళ్ళంక గ్రామం గురించి చెప్పాలంటే కృష్ణానదికి వరద వచ్చిన ప్రతిసారి ఆ ప్రాంత ప్రజలకు దినదిన గండం నూరేళ్ళ ఆయుషు అనే విధంగా రేగుళ్ళంక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. ప్రతి సంవత్సరం కృష్ణానది తన ప్రవాహ దిశను మార్చుకుంటూ నదీ సమీపంలోని గ్రామాలపై విరుచుకుపడుతుంది. రేగుళ్ళంక గ్రామం కూడా కృష్ణానదికి పక్కనే ఉండటం వల్ల వరద నీరు గ్రామంలోనికి చొచ్చుకుని రావడమే కాకుండా నీటి ప్రవాహానికి గ్రామం కోతకు గురౌతు క్రమంగా నదిలో కలిసిపోతుంది. అటువంటి సమయంలో గ్రామ ప్రజలు రేగుళ్ళంక గ్రామాన్ని దాటి రక్షణ ప్రదేశానికి రావడానికి అవకాశం లేకపోవడంతో బిక్కుబిక్కుమంటూ అక్కడే కరకట్టపై సిబిరాలు ఏర్పాటు చేసుకోవలసిన పరిస్థితి ఈ గ్రామంలో సుమారు 150 కుటుంబాల వారు నివసిస్తూ ఉండగా 90 శాతం మంది దళిత వర్గాలే ఉన్నారు. ఇది అంతా గమనించిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ 2016 సంవత్సరంలో ఆ నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడులకు రేగుళ్ళంక గ్రామ పరిస్థితులు వివరించి ఖాళీ బాట వంతెన నిర్మాణానికి సుమారు కోటి రూపాయలు పైగా నిధులు మంజూరు చేయించారు.

పులిగడ్డ గ్రామ సివారు రేగుళ్ళంక గ్రామానికి ఖాళీ బాట వంతెన, సిమెంటు రోడ్డు నిర్మాణానికి 2016 నవంబర్ నెలలో అవనిగడ్డ నియోజకవర్గ అప్పటి శాసనసభ్యులు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో నాటి పంచాయితీ రాజ్ శాఖా మంత్రి అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా వంతెన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం వంతెన పిల్లర్ల దశకు చేరుకున్న తరువాత వంతెన నిర్మాణ పనులు నిలిచిపోవడం, నిధులు మంజూరు అయినా కాంట్రాక్టర్‌తో పనులు చేయించలేకపోతున్నారని, అప్పటి పంచాయితీరాజ్ శాఖ డిఇ రమేష్‌పై మండలి బుద్ధప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్రికా మధ్యమాల్లో కథనాలు వచ్చినా సదరు అధికారిలో చలనం కలుగలేదు సరికదా.... వంతెన నిర్మాణం పిల్లర్ల దశలోనే ఆగిపోవడం ఆ నాటి ప్రతిపక్ష నాయకులు వంతెన నిర్మాణం నిలిచిపోవడంపై ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. కాగా ఆ నాడు వంతెన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. దళితులపై చిన్నచూపేలా అంటూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసినా నాటి ప్రతిపక్ష నాయకులు నేడు అధికారంలోనికి వచ్చి వారి సమయం కూడా పూర్తి కావస్తున్నా రేగుళ్ళంక వంతెన వైపు కన్నెత్తి చూడకపోవడం గమనర్హం. అధికార పగ్గాలు చేపట్టి 5 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి అసలు రేగుళ్ళంక వంతెన అనేది ఉందని మర్చిపోయారా... అన్న సందేహం కల్గుతుంది. అధికారం రాకముందు మేము అదిచేస్తాం......ఇదిచేస్తాం అంటూ ప్రజలు ఎన్నోన్నో హామీలు ఇచ్చి నేడు అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన హామీలను మర్చిపోవడం పరిపాటిగా మారింది. దళితులకు మేనమామ అని చెప్పుకుంటూ వారి ఓట్లతో అధికారం చేపట్టిన వైసిపి నాయకులు అధికారం చేపట్టిన నాటి నుండి దళితులపై తాము ప్రతాపాన్ని చూపుతున్నారు.గత ప్రభుత్వంలో ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ నిధులతో దళిత వాడలో సిమెంటు రోడ్డు వేయిస్తే నేటి ప్రభుత్వంలో అసలు అలాంటి నిధులు ఉన్నాయా... అనే సందేహం కల్గిస్తున్నారు. 5 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి అనేది చూపించకుండా గత ప్రభుత్వం మొదలుపెట్టిన అభివృద్ధి పథకాలను కూడా పూర్తిచేయక పోవడం దారుణమైన విషయం. సుమారు 15 నెలల క్రితం అవనిగడ్డకు రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంలో కూడా రేగుళ్ళంక కాలిబాట వంతెన గురించి స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ప్రస్తావించకపోవడం ప్రజలను ఆశ్చర్యాన్ని కల్గించింది. ఇప్పటికైనా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు స్పందించి మండల పరిధిలోని పులిగడ్డ సివారు రేగుళ్ళంక గ్రామానికి పిల్లర్ల దశలో నిలిచిపోయిన కాలి బాట వంతెన నిర్మాణం పునః ప్రారంభించి నిర్మాణం పూర్తి చేసి రేగుళ్ళంక గ్రామ సమస్యను పరిష్కరిస్తారని ఎంతో ఆశగా గ్రామస్థులు ఎదురుచూస్తున్నారు. ఈ సమస్య ఎప్పటికి పరిష్కారం అయ్యేనో...

# గుంటూరు జిల్లాలో నాలుగు స్థానాలకు టీడీపీ అభ్యర్థులు ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

దీంతో జిల్లాలో ఎన్నికల వేడి మొదలైంది. గుంటూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు గాను మంగళగిరి, పొన్నూరు, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుంచి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే టీడీపీ అభ్యర్థులను. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పొత్తులో భాగంగా తెనాలి టికెట్ ను జనసేన కేటాయించారు. ఇక్కడి నుంచి జనసేన పార్టీ పిఎసిఎస్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పోటీ చేస్తారని ఆయన అభ్యర్థిత్వాన్ని పవన్ కళ్యాణ్ శనివారం ప్రకటించారు. టీడీపీ జాబితాలో పొన్నూరు నుంచి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, మంగళగిరి నుంచి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్, తాడికొండ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, ప్రత్తిపాడు నుంచి రిటైర్డ్ కలెక్టర్ రామాంజనేయులు. పోటీ చేస్తారని టీడీపీ ప్రకటించింది. ఇక అత్యంత కీలకమైన గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించలేదు. రెండో జాబితాలో ఇక్కడ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఈ రెండు నియోజకవర్గాల్లో వైసీపీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. మంచు పెద్దలు లేనివిధంగా వైకాపా ఈ రెండు స్థానాల్లో గుంటూరు తూర్పును ముస్లిం మహిళ షేక్ నూరి ఫాతిమాకు, గుంటూరు పశ్చిమ సెగ్మెంట్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి బీసీ సామాజిక వర్గానికి చెందిన విడుదల రజనీకి కేటాయించారు. ఈ సెగ్మెంట్లలో ఈసారి ఎన్నికల పోరు రసవత్తరంగా సాగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఇప్పుడు 2024 లో జరగబోయే ఎన్నికల్లో తిరిగి మంగళగిరి నుంచే పోటీ చేసి ఆ రెండోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఈసారి లోకేష్ పై వైకాపా బలమైన సామాజిక వర్గానికి చెందిన బిసి నేతను పోటీకి దింపబోతున్నారు. ఇప్పటికే నారా లోకేష్ రెండు మూడు దఫాలుగా మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించారు. యువ గళం పాదయాత్ర కూడా నిర్వహించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈసారి నారా లోకేష్ ను గెలిపించేందుకు వ్యూహాత్మకంగా కదులుతున్నారు. టీడీపీకు దూరంగా ఉన్న నేతలను మళ్లీ పిలిచి మాట్లాడుతున్నారు.

పొన్నూరు టీడీపీ నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ గాలిలో ఓటమిపాలైన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ 2014 ఎన్నికల్లో మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన తొలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల జాబితాలో ధూళిపాళ్లకు స్థానం దక్కింది.. వైకాపా నుంచి తిరిగి ప్రస్తుత ఎమ్మెల్యే కిలారు. వెంకట రోశయ్య పోటీ చేస్తారని సమాచారం. మరోసారి ధూళిపాళ్ల, కిలారు మధ్య ఆసక్తికరమైన పోరు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ నియోజకవర్గంలో ఇరు పార్టీల నేతలు పెద్ద ఎత్తున ప్రత్యేక వాహనాల్లో ప్రచారం చేస్తున్నారు. ధూళిపాళ్లకు టికెట్ కేటాయించడంతో

పొన్నూరు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు శనివారం పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఇక ప్రత్తిపాడు నియోజకవర్గం ఎస్సీలకు కేటాయించబడింది. ఈ నియోజకవర్గంలో నుంచి టీడీపీ అభ్యర్థిగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేసిన మాజీ కలెక్టర్ రామాంజనేయులు అభ్యర్థిత్వాన్ని టీడీపీ ప్రకటించింది. ఆయనను ప్రత్తిపాడు సమన్వయకర్తగా ఐదు నెలల క్రితమే టీడీపీ నియమించింది. అప్పటినుంచి ఆయన నియోజకవర్గంలో పర్యటిస్తూ, స్థానిక టీడీపీ నాయకులను కలుస్తూ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. గతంలో రామాంజనేయులు కర్నూలు జిల్లాలోని కోడుమూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈసారి ఆయన గుంటూరు జిల్లాలోని ప్రత్తిపాడు సెగ్మెంట్ నుంచి. పోటీ చేస్తున్నారు. వైకాపా కూడా రెండు నెలల క్రితం ప్రత్తిపాడుకు బాలస్వామి శ్రవణ్ కుమార్‌ను సమన్వయకర్తగా నియమించింది. ఇప్పటివరకు ప్రత్తిపాడు నుంచి మూడుసార్లు విజయం సాధించి. వైయస్ జగన్ మంత్రివర్గంలో హోం శాఖ మంత్రిగా పని చేసిన మేకతోటి సుచరిత ఈసారి వ్యూహాత్మకంగా తాడికొండ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుంది. ఇప్పటికే ఆమె అభ్యర్థిత్వాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. తాడికొండ నియోజకవర్గం నుంచి ఈసారి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా తెనాలి శ్రావణ్ కుమార్ తిరిగి పోటీ చేయబోతున్నారు. శనివారం చంద్రబాబు ప్రకటించిన తొలి జాబితాలో. శ్రవణ్ కుమార్‌కు చోటు దక్కింది. 2014 ఎన్నికల్లో తాడికొండ నుంచి గెలిచిన శ్రవణ్ కుమార్ 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. తిరిగి 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు శ్రావణ్ కుమార్‌కే చంద్రబాబు అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఆయన గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

**తెనాలి నుంచి జనసేన అభ్యర్థిగా నాదెండ్ల పోటీ**

ముందుగా ఊహించినట్లు తెనాలి సీటును తెలుగుదేశం పార్టీ కొత్తలో భాగంగా జనసేనకు కేటాయించింది. ఈ స్థానం నుంచి మాజీ స్పీకర్, జనసేన పార్టీ పిఎసిఎస్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పోటీ చేస్తారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శనివారం ప్రకటించారు. పవన్ ప్రకటించిన తొలి జాబితాలో ఐదుగురు అభ్యర్థులు ఉన్నారు. నాదెండ్లకు కూడా తొలి జాబితాలోనే తెనాలి సీటు దక్కింది. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్ గెలుపొందారు. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా పనిచేశారు 2014లో తెనాలి నుంచి పోటీ చేసి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ తరువాత పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో చేరి. ఆ పార్టీలో కీలకమైన పొలిటికల్ ఎఫైర్ కమిటీ చైర్మన్ గా. పనిచేస్తున్నారు. పవన్ కళ్యాణ్ గట్టిగా పట్టుబట్టి తెనాలి సీటీను పొత్తులో తీసుకున్నారు. ఇక్కడ బలమైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ దీంతో తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. 2019 నుంచి ఇప్పటివరకు ఆలపాటి నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉన్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. నాదెండ్ల మనోహర్‌కు ఈ సీటు కేటాయించడంతో కినుకు వహించిన ఆలపాటి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. త్వరలో టీడీపీ తెనాలి నియోజకవర్గం కార్యకర్తలు సమావేశం నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది.

# వ్యాస్‌కు మొండి చెయ్యి

## వార్త విని అస్వస్థత గురైన వేదవ్యాస్

## వ్యాస్ అభిమానులు ఆందోళన





**కృత్తివెన్ను ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :** మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ కి తెలుగుదేశం పార్టీ మొండి చేయి చూపించింది. శనివారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పెడన టికెట్ ను కాగిత కృష్ణ ప్రసాద్ కు కేటాయించడంతో వ్యాస్ వర్గీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కృత్తివెన్ను మండలం చినపాండ్రాక పంచాయతీ పరిధిలో వ్యాస్ పర్యటిస్తున్న సమయంలో టికెట్ కేటాయించలేదు అనే వార్త తెలియగానే ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. 2019లో చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నేను పోటీ చేయకుండా ఆగిపోయానని 2024 లో తప్పకుండా సీటు కేటాయిస్తారు అనే నమ్మకంతో ఇప్పటివరకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని కూడా కలిసి తనకు సీటు కేటాయించాలని కోరినట్లు ఆయన వివరించారు. అయినప్పటికీ తనను పరిగణలోకి తీసుకోకపో వడంతో ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో చంద్రబాబు నాయుడు ఆదేశాలను సారం పోటీ నుంచి తప్పుకున్నానని ఇప్పుడు సీటు కేటాయించకుండా చంద్రబాబు మాట తప్పారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో అధిష్టా నాన్ని కలిసి వివరాలడుగుతానని అనంతరం కార్యకర్తలు అభిమానులు ఆదేశానుసారం ముందుకు వెళతానని అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగానైన పోటీ చేస్తానన్నారు. భావోద్వేగానికి గురైన ఆయన అస్వస్థతకు గురై సొమ్మసిల్లిపో యారు. వెంటనే అక్కడ ఉన్న నాయకులు హుటాహుటిన చినపాండ్రాక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం తరలించారు. అయితే వ్యాస్ కు సీటు కేటాయించకపోవడంతో కాపు వర్గీయులతో పాటు అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

### తెలుగుదేశం - జనసేన ఉమ్మడి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం - జనసేన ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర.

### కొల్లు రవీంద్రకు టికెట్ ఖరారుపై ఆర్కే స్పందన




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం కూటమి అభ్యర్థిగా టిడిపి కి చెందిన కొల్లు రవీంద్ర పేరును ప్రకటించడంపై నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో అనేకసార్లు మచిలీపట్నం సీటు తనకే అని అధినేత పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని, అయితే టీడీపీకి సీటు ఖరారు చేసే ముందు తనతో ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. దీనిపై తమ పార్టీ అధినేతతో మాట్లాడి కొల్లు రవీంద్రతో కలిసి పని చేసేది లేనిది మీడియా ముఖంగా చెబుతానన్నారు.

### పెళ్లి రోజు సందర్భంగా పేదలకు బోజనాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సహాయ ఫౌండేషన్ చేపట్టిన రూ.15/- భోజనం కార్యక్రమం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పేద ప్రజల దీవెనలు, బందరు ప్రజల ఆశీస్సులతో దిగ్విజయంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాత గాంధీ బొమ్మ శివాలయం నిర్వాహకులు దేసు వెంకట సత్య రాంబాబు, శివనాగ రోజా ల పెళ్లి రోజు సందర్భంగా పేదలకు బోజనాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు యం.డి.ఉస్మాన్ బాషా, మీడియా విభాగం చైర్మన్ కాగిత సాంబ శివరావు, మహిళవిభాగం కార్యదర్శి నూర్జహాన్, విన్నకోట సంధ్య పాల్గొన్నారు.

### శ్రీ జ్యేష్టా దేవి సమేత శనైశ్చర స్వామి వార్ల శాంతి కళ్యాణ మహోత్సవం



**నందిగామ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రామలింగేశ్వర నగర్ లో వేంచేసి యున్న శ్రీ సాయి అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో శనివారం నిర్వహించిన శ్రీ జ్యేష్టా దేవి సమేత శనైశ్చర స్వామి వార్ల శాంతి కళ్యాణ మహోత్సవం ఘనంగా అనంతరం భారీ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ మహోత్సవంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే కి ఆలయ పండితులు వేదాశ్వీర్వచనాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 25వ తేదీ ఆదివారం 54 కేంద్రాల్లో జర గనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలు పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ, జగనన్న శాశ్వత భూ హక్కు-భూరక్ష, అసైన్డ్ భూముల హక్కులు, నూతన ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు తదితర అంశాలపై సీఎస్ జవహర్ రెడ్డి సమీక్షించి వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని.. జిల్లాలో 24,373 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణ ప్రక్రియలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, తాగునీరు, బందోబస్తు, వైద్య శిబిరాలు ఇలా వివిధ అంశాలకు సంబంధించి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 10 గంటల మధ్య అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్, క్యాలిక్యులేటర్, ట్యాబ్, ఐ-పాడ్, బ్లూటూత్, పేజర్ వంటి ఏ ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి ఉండదని తెలిపారు. అభ్యర్థి హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ఒరిజినల్ వ్యాలిడ్ ఫొటో గుర్తింపు కార్డు (ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటరు ఐడీ తదితర) తీసుకురావాలని సూచించారు. కమిషన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్‌పై ఫొటో/సిగ్నేచర్ సరిగా కనిపించకుంటే అలాంటి వారు గజిటెడ్ ఆఫీసర్ అటెస్ట్ చేసిన మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకొచ్చి, ఇన్విజిలేటర్‌కు అందజేయాలన్నారు. అభ్యర్థులు ఏవైనా సందేహాలుంటే కలెక్టరేట్ ఫోన్ నెం. 0866 2575833కి ఫోన్ చేయాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. జె.సుమన్, కలెక్టరేట్ డీటీ ఎం.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ - జనసేన తొలిజాబితాలో 99 మంది విద్యావంతులే..



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** టీడీపీ -జనసేన శనివారం ప్రకటించిన తొలి జాబితా లోని 99 మంది అభ్యర్థుల్లో అందరూ విద్యావంతులు కావడం విశేషం. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నుంచి పోటీ చేయనున్న రామాంజనేయులు ఐఏఎస్ కాగా, ముగ్గురు ఎంబీబీఎస్ చదివిన వైద్యులు, ఇద్దరు పీహెచ్‌డీ చేసిన డాక్టరేట్లు ఉన్నారు. మిగిలిన 93 మంది అభ్యర్థుల్లో 30 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 63 మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారు. మొత్తం 99 మందిలో 13 మంది మహిళలకు చోటు దక్కింది. వయసురీత్యా చూస్తే 45 ఏళ్లలోపు పోటీ చేసేవారు 24 మంది ఉండగా.. 46 నుంచి 60 ఏళ్లలోపు వారు 55, 61 నుంచి 70 ఏళ్ల లోపు వారు 20 మంది ఉన్నారు. దాదాపు కోటి 3లక్షల మంది నుంచి అభ్యర్థుల ఎంపిక కోసం అభిప్రాయ సేకరణ చేసినట్టు సమాచారం. అభ్యర్థుల ఎంపికలో యువత, బీసీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు.



### నూతన ద్వజస్థంబ పూజలో యార్లగడ్డ.

**గన్నవరం (ఉంగుటూరు), ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలంలోని పోనుకుమాడు గ్రామంలో గంగా పార్వతి సమేత రాజరాజేశ్వరాలయం జీవ ద్వజ స్తంభ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ప్రతిష్ట పూజ కార్యక్రమంలో వేదపండితుల నడుమ వేదమంత్రాలతో హోమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమంలో పాల్గొన్నా యార్లగడ్డ వెంకట్రావు కు స్వామి వారి పూజ కార్యక్రమం నిర్వహించి పండితులు ఆశీర్వచనం చేసి 2024 జరిగే ఎన్నికలలో అత్యధిక మెజార్టితో గెలవాలని ఆకాక్షించారు. అనంతరం అన్నసంతర్పన కార్యక్రమంలో గ్రామస్థుల తో కలసి పాల్గన్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఆరుమళ్ల.కృష్ణారెడ్డి, సెక్రెటరీ ఆళ్ల హానోక్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ ఫాఖిర్, గ్రామ నాయకులు కొంజెట్టి సాంబయ్య, ఆళ్ల సత్యనారాయణ, జోషి కుమార్, మాజీ సర్పంచ్ గుండనేని, నాని, మున్నా, రామకృష్ణ, తేలు సత్యనారాయణ, చల్లగోల్ల. షన్ముక్, పసుమర్తి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

### గుంటుపల్లి వెంకట్రావు మాష్టారుకు నివాళులు



**నందిగామ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 12 వ వార్డులో ప్రముఖ వ్యాపారవేత్త గుంటుపల్లి శ్రీ హర్ష తండ్రి మాజీ కౌన్సిలర్ గుంటుపల్లి వెంకట్రావు మాష్టారు అనారోగ్యంతో మృతి చెందారు. మాస్టారు పార్థివ దేహానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ అరుణ్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి.. వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది.. వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన గుంటుపల్లి వెంకట్రావు మాష్టారు.. ఉద్యోగ విరమణ అనంతరం రాజకీయాల్లోకి వచ్చి 12 వ వార్డు కౌన్సిలర్ గా ప్రజా సేవ చేసి.. వివాదారహితుడిగ పెద్దమనిషిగా, సౌమ్యుడిగా పేరు సంపాదించారని.. ఆయన మృతి బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### సరికొత్త శాంసంగ్ గెలాక్సీ ఫిట్3తో ఉత్తమంగా ఉండటానికి ప్రేరణ




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, గెలాక్సీ ఫిట్3ని విడుదల చేయబోతునట్లు వెల్లడించింది. ఇది అధునాతన ఆరోగ్య పర్యవేక్షణ సాంకేతికతను ప్రజాస్వామీకరించే, సరికొత్త ఫిట్‌నెస్ ట్రాకర్. ప్రతి ఒక్కరూ తమ ఉత్తమ అనుభూతిని పొందేలా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేలా చేస్తుంది. గెలాక్సీ ఫిట్3 అనేది శాంసంగ్ యొక్క తాజా వెరబుల్ డివైజ్. ఇది విస్తృత స్థాయి డిస్‌ప్లేతో అల్యూమినియం బాడీని కలిగి ఉంది. వినియోగదారులు తమ ఆరోగ్యం, సంరక్షణ డేటాను, రోజువారీ వ్యాయామాల నుండి ప్రశాంతమైన నిద్ర వరకు నేరుగా వారి మణికట్టు నుండి, రోజంతా ట్రాక్ చేయడానికి అనుమతిస్తుంది.



## నందిగామ టీడీపీ అభ్యర్థిగా తంగిరాల సౌమ్య

### సంబరాలు నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు...



**నందిగామ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** తెలుగు దేశం జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా ప్రవేశ పెట్టిన 2024 ఎన్నికల్లో పోటీ చేయుచున్న శాసనసభ్యుల తొలి జాబితా విడుదల చేయడంతో ఆ తొలి జాబితాలో నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పేరు టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థినిగా ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకు,పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. టికెట్ వచ్చిన సందర్భంగా పట్టణంలోని సౌమ్య ఇంటి వద్ద నుంచి రథం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ కార్యాలయ, గాంధీ సెంటర్‌లో పెద్ద ఎత్తున బాణాసంచి కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. నందిగామలో సునాయసంగా టీడీపీ జెండా ఎగురుతుందని టీడీపీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్స్,టీడీపీ నాయకులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, శ్రీనివాస చారి, షేక్ ఇమామ్ జానీ, షేక్ కాజా, ఏ వన్ శ్రీనివాసరావు, వడ్డెల్లి సాంబశివరావు, మనబోతుల శ్రీరామ తదితరులు పాల్గొన్నారు.

## కాగితకు సీటు - తెలుగు తమ్ముళ్లు సంబరాలు



**కృత్తివెన్ను ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ప్రస్తుత తెలుగుదేశం పెడన ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ కు ఆ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే సీటు ప్రకటించడం పట్ల తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. శనివారం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కాగిత కృష్ణ ప్రసాద్ కు పెడన ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు ఖరారు చేసారు. గత కొంతకాలంగా పార్టీ టికెట్ పై పలు ఊహగానాలు వ్యక్తమైనప్పటికీ కాగితకు పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించడంతో తెలుగు తమ్ముళ్లు ఆనందోత్సాహాలలో తెలియాడుతున్నారు. పార్టీకోసం అహర్నిశలు శ్రమించిన కాగిత కృష్ణ ప్రసాద్ కు సీటు కేటాయించడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. 2019లో జోగి రమేష్‌పై ఓట మిపాలైనప్పటికీ ఎక్కడ నిరాశా నిస్పృహలకు లోను కాకుండా పార్టీ కోసం పార్టీ కార్యకర్తల కోసం ఎప్పుడు ముందుండేవారన్నారు. పార్టీ అప్పజెప్పిన ప్రతి పనిని నిబద్ధతతో పనిచేసే పార్టీని బలోపేతం చేసేలా కృషి చేశార న్నారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు కాగిత ఇంటికి వెళ్లి అభినందనలు తెలియజేశారు.

## డ్రైనేజీ శాఖ కార్యాలయం ప్రారంభం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండల కార్యాలయాల ప్రాంగణంలో రూ.19.98 లక్షలతో నిర్మించిన స్పెషల్ డ్రైనేజీ శాఖ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు శనివారం ప్రారంభించారు. సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి, వైసీపీ రైతువిభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, సింహాద్రి వికాస్, డ్రైనేజీ శాఖ ఈఈ ఆర్. విజయలక్ష్మి, స్థానిక అధికారులు వెంకటేశ్వరరావు, చిరంజీవి, రాంకుమార్, ప్రజాప్రతినిధులు మోపిదేవి ద్వారకానాథ్, వల్లూరు ఉమ, సొసైటీ చైర్పర్సన్లు శీరం నాని, పాగోలు ఫణి తదితరులు పాల్గొన్నారు.

# హంసలదీవి అభివృద్ధికి కృషి చేస్తాం

### జనసే మాదివాడ వెంకటకృష్ణ

### వేలాదిమంది భక్తులకు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న హంసలదీవి క్షేత్రం అభివృద్ధి కి జనసేన పార్టీ కృషి చేస్తుందని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్) అన్నారు. శనివారం మాఘ పౌర్ణమి సింధు స్నానాలకు విచ్చేస్తున్న భక్తుల కోసం సాగరతీరంలో నియోజకవర్గ జనసేన పార్టీ, అక్షయ డెవలపర్స్ సహకారంతో 7000 మందికి పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్య క్రమాన్ని మాది వాడ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వ ర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా సిం ధు స్నానాల కోసం విచ్చేస్తున్న భక్తులకు మజ్జిగ, పులిహార ప్యాకెట్ల పంపిణీ



కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సాగర సంగమ ప్రాంతం మన అవనిగడ్డ నియోజకవర్గం లో ఉండడం అందరికీ కూడా చాలా గర్వకారణం అని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని, ఖచ్చితంగా జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం లోకి రాగానే సాగర సంగమం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, పిట్టల్లంక, లింగారెడ్డి పాలెం సర్పంచులు కనగాల వెంకటేశ్వరరావు, యర్రం శెట్టి శ్రీ దుర్గా, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, తోట రాజేష్, కోట సురేంద్ర, బచ్చు పూర్ణచంద్రరావు, యర్రంశెట్టి దామోదర్ రావు, కోట సుబ్బారావు తో పాటు జనసేన నేతలు పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థికి స్కాలర్ షిప్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతిభావంతులైన మెరిట్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం తోట ప్రవీణ్ మెమోరియల్ స్కారల్ షిప్‌లు అందచేస్తున్నారు. శనివారం శ్రీరామ వెల్ఫేర్ సోసైటీ కార్యాలయంలో తోట ప్రవీణ్ మెమోరియల్ స్కాలర్ షిప్‌ను సోసైటీ కన్వినర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన విన్నకోట సుజాత కృష్ణా యునివర్సిటిలో ఎం.ఎస్.ఇ మెరిట్‌లో చదువుతున్న విద్యార్థికి 5 వేల రూపాయలు స్కాలర్ షిప్‌ను అందచేసి మాట్లాడారు. ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు పంపిణీ చేయడం జరుగతుందని శ్యామ్ కిషోర్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ విశ్రాంత అధికారి పుట్టి కృష్ణ, తోట నరసింహానాయుడు, మోపిదేవి కోటేశ్వరరావు,



సాయి ఫణీంద్రలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పట్టణాలకు ధీటుగా గ్రామాలు అభివృద్ధి

### రాష్ట్ర వ్యాప్తంగా 87 శాతం గృహాలకు మంచి చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి

### ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



**చందర్లపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని "ఏటూరు" గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ప్రతి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 87 శాతం గృహాలకు సంక్షేమ పథకాల ద్వారా మంచి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలకు సాధ్యం కాని రీతిలో సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో రూ.2.50 లక్షల కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు స్థానికంగా గ్రామ సచివాలయం భవనాలు, రైతు భరోసా కేంద్ర భవనాలు, వైయస్ఆర్ విలేజ్ హెల్త్ సెంటర్లు నిర్మాణం చేసి విస్తృతమైన సేవలు అందిస్తూ.. గ్రామాలను సైతం పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రజలు మద్దతు పలికి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు..

## రూ.10 లక్షల అంచనా వ్యయంతో సీసీ డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ

### ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు

**చందర్లపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెలది కొత్తపాలెం గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నాం గ్రామాల్లో మురుగునీటి పారుదల పై ప్రత్యేక దృష్టి పెట్టి సీసీ డ్రైనేజీల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాలు నూతన శోభను సంతరించుకుంటున్నాయి. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర



అభివృద్ధిగా పని చేస్తున్నారు అని అన్నారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరిస్తున్నారు గత ప్రభుత్వంలో గ్రామాలు సమస్యలతో కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి ఉన్నాయన్నారు అభివృద్ధి జాడే కనపడలేదన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విఐటి ఏపీ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన సాంస్కృతిక క్రీడల ఉత్సవాలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : విఐటి-ఏపి విశ్వ విద్యాలయంలో ఘనంగా ప్రారంభమైన విటోపి యా 2024 వార్షిక క్రీడల మరియు సాంస్కృతిక ఉత్సవం ఘనంగా నిర్వహించారు శనివారం విటో పియా 2024 వార్షిక క్రీడల మరియు సాంస్కృతిక ఉత్సవం మొదటిరోజు సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యా యి. అనం తరం సంగీత మరియు నృత్య విభాగాల లో మొదటి దశ పోటీలు ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు వసుదైకం అనే వివిధ రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించే సాంప్రదాయ ర్యాలీ తో ప్రారంభమ య్యింది. ఈ సంద ర్భంగా విశ్వవిద్యా లయ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటా రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని, అవి విద్యార్థుల మనసికాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, విటోపియ వంటి క్రీడల మరియు సాంస్కృతిక ఉత్సవం ద్వారా విద్యార్థులు తమ క్రీడా, సాంస్కృ తిక ప్రతిభను పెంపొందించుకోవటానికి సాధ్యపడు తుందని తెలియచేసారు. సాయంత్రం జరిగిన ప్రో-షో లో మిథున్, దీపక్, నేహా గానం అందరినీ ఆకట్టుకొనగా, జమ్మర్స్ బ్యాండ్, తాయికుడ్యం బ్రిడ్జ్ కేరళ బ్యాండ్, డిజె న్యూక్లియ బ్యాండ్ ల సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విఐటి-ఏపి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కోట రెడ్డి, విఐటి-ఏపి విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, విటోపియా కన్వీనర్ డాక్టర్ సుధాకర్ ఇలంగో, విటోపియా స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ ఖాదీర్ పాషా, విద్యార్థులు, ఉపాధ్యా యులు, ప్రత్యేక ఆహ్వానితులు, అతిథులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలో ఉచిత ప్రవేశాల కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఒకటవ తరగతిలో 25% ఉచిత ప్రవేశాల కొరకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిందని మండల విద్యా వనరుల అధికారి కే. శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈనెల 24 నుండి మార్చి 14 వరకు అర్హులైన పిల్లల తల్లిదండ్రులు వెబ్సైట్ ద్వారా సంబంధిత పత్రాలు దరఖాస్తు చేసుకోవాలన్నారు .అనాథ హెచ్ఐవి ప్రభావితులకు ఐదు శాతం షెడ్యూల్ కులాలకు 10% ఎస్టి కులాలకు 14 శాతం బలహీన వర్గాల కు బిసి మైనార్టీ ఇతరులకు ఆరు శాతాంగా నియమించబడిందని అన్నారు .దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ సచివాలయం ,ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా తెలిపారు .గ్రామీణ ప్రాంతంలో సంవత్సరం ఆదాయం 1,25,000 పట్టణ ప్రాంతాల్లో లక్ష 44,000 ఆదాయం ఉండాలన్నారు .అర్హులైన పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ



గుంటూరు మేజర్ న్యూస్ : సామాజిక సేవా కార్య క్రమంలో భాగంగా గుంటూరు,పల్నాడు, బాపట్ల జిల్లాలలో గవర్నమెంట్ కాలేజీలో చదివిన పేద మరియు ప్రతిభ కనబరిచిన విద్యార్థునిలు 167 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినిలు కు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ స్కాలర్షిప్లు పంపిణీ చేసింది.. ఈ కార్యక్రమం మాజేటి రామ్ కళ్యాణ్ మండపంలో ఘనంగా జరిగింది... ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని) ,రాజమండ్రి డిఎస్పి, టీవీ.రత్నస్వా మీలు పాల్గొని విద్యార్థులకు స్కాలర్షిప్లు అంద జేశారు... కార్యక్రమాన్ని ఉద్దేశించి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ రానున్న సమాజంలో మీ భవిష్యత్తునీ మీరే తీర్చిదిద్దుకోవాలని అన్నారు.. మీరు ఉన్నత స్థితికి వచ్చాక మీరు కూడా సహాయం చేసే స్థితికి రావాలని అన్నారు.. సత్సంకల్పంతో సమాజానికి ఉపయోగపడాలని అన్నారు.. టీవీ.ర త్నస్వామి మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రోత్సహిం చిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు ..ప్రతిభకు గుర్తింపు పొందిన వారు రెట్టింపు ఉత్సాహం వస్తుందని అన్నారు.. ప్రణాళిక బద్ధంగా చదివే చదువు సమాజానికి ఉపయోగపడుతుం దని అన్నారు.. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ లు మాట్లాడుతూ గుంటూరు నగరం నలుమూలల నుండి విచ్చేసిన విద్యార్థినిలు మలబార్ గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఈ స్కాలర్షిప్లు పంపిణీ చేశామని అన్నారు.. పూర్ మరియు మెరిట్ ఆధారంగా చేసుకుని 167 మందికి పైగా విద్యార్థి దరఖాస్తుదారులు గుర్తించబ డ్డాయి వారికి 14,78,000 స్కాలర్షిప్ల ప్రకటించా రన్నారు.. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 5,000 మంది పేద విద్యార్థులను ఎంపిక చేసి 8000 నుండి 10,000 వరకు స్కాలర్షిప్లు అందిస్తామని ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ ప్రకటించింది అన్నారు.. మలబార్ గ్రూపు యొక్క నిబద్ధతలో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలకు దాతృత్వ కార్యక్రమాలకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లాభాలలో 5,% ఈ ప్రాంతంలో ఖర్చు పెడుతుందని అన్నారు.. మల బార్ గ్రూపు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముఖ్యంగా గృహ నిర్మాణం ,వైద్య సహాయం, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారిక మరియు విద్యా రంగాల్లో దృష్టి సారిస్తోందన్నారు. గత 20 సంవత్సరాలలో మలబార్ గ్రూపు వారి మలబార్ చారిటబుల్ ట్రస్ట్ 33 కోట్ల రూపాయలకు పైగా వైద్య సహాయం వెచ్చించిందని అన్నారు . అవసరాల్లో ఉన్న ఆరు లక్షల మందికి తమ సహాయం అందించారు.. పేదల గృహ నిర్మాణం కోసం 2004లో మలబార్ హౌసింగ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించింది ..ఇప్పటివరకు ఈ ట్రస్ట్ 15 వేల పేద కుటుంబాలకు 47 కోట్ల రూపాయలకు మించి నిధులు అందించింది... విద్యార్థులకు ప్రతి సంవత్సరం 2000 నుండి 3000 వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు.. గత ఐదేళ్లలో మలబార్ గ్రూపు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లోని 15 వేల మంది బాలికలకు దాదాపు రెండు కోట్ల రూపాయలు స్కాలర్షిప్ల అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ది రమణ రావు, గుంటూరు జిల్లా, జగన్నాథం పద్మ గుం టూరు జిల్లా మొదలగున వారు పాల్గొన్నారు.

# సువార్త స్వస్థత పండుగలను విజయవంతం చేయాలి. రెవరెండ్ డాక్టర్ పాల్ ఇమ్మానుయేల్



పొన్నూరు మేజర్ న్యూస్ : ఏసుక్రీస్తు లోక రక్షకుడని సర్వ మానవాళికి ఆయన బోధలు ప్రకటించి మానవాళి పాప విముక్తి పొందేందుకు సేవకులు అలుపెరగని పరిచర్య చేయాలని రెవ. డాక్టర్. పాల్ ఇమ్మానుయేల్ అన్నారు.నిడుబ్రోలు బెతెస్ట్ ఫుల్ గాస్పెల్ ప్రార్థనమందిరం లో శనివారంపాస్టర్స్ యూనివర్సల్ క్రిస్టియన్ ఫెలోషిప్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో జరిగిన "ప్రత్యేక సేవకుల కూడిక" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 27, 28, 29 తేదీలలో జి బి సి రోడ్డు సజ్జా ఫంక్షన్ హాల్ ఎదురు స్థలంలో జరిగే సువార్త స్వస్థత పండుగలను విజయవంతం చేసేందుకు సేవకులు సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం సువార్త పండుగల పరిచర్య కమిటీ, ప్రత్యేక ఆహ్వానితుల కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ప్రత్యేక సేవకుల కూడిక కార్యక్రమంలో ప్రెసిడెంట్ చింతల మోజెస్ చౌదరి, సెక్రటరీ రెవరెండ్ ఆర్. పౌలస్, ట్రెజరీ కే. నాని, కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల పాస్టర్లు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రంలో మా పార్టీ గెలుస్తుంది



తాడికొండ మేజర్ న్యూస్ : మా పార్టీని గెలిపిస్తే ఒక్కసారి మమ్మల్ని ఓటు వేసి గెలిపిస్తే డ్రోక్రా గ్రూపులకు రాజధానిలో 1000 గజాల ప్లాటిస్తానంటూ ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరావు అన్నారు. తాడికొండ మండలం నిడుముక్కల గ్రామంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ స్థాపించి 6 నెలల కాలం నుంచి రాష్ట్రం మొత్తం పర్యటించడం జరిగిందని గుంటూరు తెనాలి బాపట్ల ఒం గోలు నెల్లూరు తిరుపతి జిల్లాలతో పార్టీ ప్రచారంలో పాల్గొన్నట్లు ప్రజలలో విశేష స్పందన లభించినట్లు తెలిపారు. త్వరలో విజయవాడ నుంచి శ్రీకాకుళం వరకు పర్యటన చేయబోతున్నాం ప్రతి డ్రోక్రా గ్రూపులకు రాజధానిలో వెయ్యి గజాల ప్లాటు ఇస్తామని మేనిఫెస్టోలో చేర్చడం జరిగింది గతంలో తెలుగుదేశం పార్టీ ప్రజలను మోసం చేసిందని కొంతమంది పెట్టుబడిదారులు రాజధాని ఇదేనని స్థలాలు కొన్నారు తమ సొంత డబ్బులు పెట్టుబడి పెట్టి నష్టాలు పాలయ్యారు ఒక్కసారి మా ఏ ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేయండి ఒక్క ఛాన్స్ ఇవ్వండి ఇప్పుడు పదవిలో ఉన్న పార్టీ సిద్ధం అంటున్నారు మరొకరు సంసిద్ధ మంటున్నారు వారు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని మా పార్టీకి ఓటు వేయండి మీరందరినీ కోటీశ్వరులు చేసే బాధ్యతను తీసుకుంటాను మా పార్టీ మేనిఫెస్టో రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం కోటీశ్వరులు కావాలన్నదే మా ధ్యేయం గతంలో రెండు ఎకరాల ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాలేదా జగన్మోహన్ రెడ్డి కూడా రైతు కుటుంబానికి వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి కాలేదా మేము కూడా ముఖ్యమంత్రి అయ్యి మా పార్టీ వచ్చిన వెంటనే వాలంటీర్లని పర్మినెంట్ చేస్తాం విద్యా వైద్యం ఫ్రీగా అందిస్తాం కోటి ఉద్యోగాలు ఇస్తాం పెద్ద పెద్ద కంపెనీలను ఇక్కడకు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాల అవకా శం కల్పిస్తాం ప్రజలందరూ ఆర్థికంగా ఎదిగి రాష్ట్రం మొత్తం సస్యశ్యామలంగా ఉండేటట్లు మా పార్టీ చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ175 ఎమ్మెల్యేలను 25 మంది ఎంపీలకు ఓటు వేసి గెలిపించాలని ఏఆర్ఎస్ ఆంధ్ర రాష్ట్ర సమితికి ఓటేయాలని కోరుతున్నాను అని తెలిపారు.

# ఉపయోగం లేని ప్రభుత్వం : పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఉద్యోగాలు లేవు, క్యాంపస్ సెలక్షన్లు లేవని ఓవైపు విద్యార్థులు, చలానాల రూపేనా నెలకి రు. 5-6 వేలు వసూలు చేస్తున్నారని మరోవైపు ఆటో డ్రైవర్లు వాపోయారు. టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ను గుంటూరులోని పార్టీ కార్యాలయంలో నగరంలోని ఇంజనీరింగ్ విద్యార్థులు, ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు శనివారం కలిశారు. జగన్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా డా. పెమ్మసానికి వివరించారు. గడిచిన ఐదేళ్లలో కూడా చంద్రబాబు సీఎం గా ఉంటి ఉంటే తమకీ కష్టాలు ఉండేవి కావని విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ఏడాదికి రూ. 10 వేలు ఇస్తున్న జగన్, చలానాల రూపంలో నెలలో రూ. 5-6 వేలు వసూలు చేస్తున్నాడన్నారు. ఎవరికీ తెలియకుండా తీస్తున్న ఫోటోల ద్వారా ఒక్కో చలానా నుంచి రూ.1035 చొప్పున నెలకు ఐదు 5-6 సార్లు ఫైన్లు పడుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ఒక్కో రోజు ఇంటికి ఒక రూపాయి కూడా తీసుకెళ్లలేకపోతున్నామని డ్రైవర్లు తమ ఆవేదనను వివరించారు. సమస్యలపై స్పందించిన డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చాక అధిష్టానం దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి తగిన పరిష్కారం అందేలా చూస్తామన్నారు. అనంతరం గుంటూరు ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల నుంచి టిడిపి సానుభూతి పరులైన పలువురు దివ్యాంగులు కూడా పెమ్మసాని చంద్రశేఖర్ గారిని కలిశారు. మీ తొలి అడుగు మా అభివృద్ధి వైపే పడాలని, మా వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా టిడిపి తమకు వాహనాలు అందించిందని, టిడిపి తోనే తమకు న్యాయం జరిగిందని ఈ సందర్భంగా దివ్యాంగులు పేర్కొన్నారు.

## లావు రత్తయ్యను కలిసిన డాక్టర్ పెమ్మసాని



గుంటూరు, మేజర్ న్యూస్ : విజ్ఞాన్ యూనివర్సిటీ చైర్మన్ లావు రత్తయ్యను ఆయన నివాసంలో టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు కలిసి ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ నగరంలో టిడిపి హవా స్పష్టంగా కనబడుతుందని, ముఖ్యంగా 'తొలి అడుగు' ఫ్లెక్సీల ద్వారా మీ మొదటి ఆలోచన ప్రజలలోకి బాగా చొచ్చుకుపోయిందని అన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్.. 85 మద్యం బాటిళ్లు స్వాధీనం



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరురూరల్ పరిధిలోని మన్నవ గ్రామంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పొన్నూరు సెబ్ అధికారులు పక్కా సమాచారంతో అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 85, 180 ఎంఎల్ బాటిల్స్ తో పాటు మద్యం తరలిస్తున్న హెూండా యాక్టివా వెహికల్ ను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో సె బ్ అడిషనల్ ఎస్పీ ఎం వెంకటేశ్వరరావు మీడియాకు వెల్లడించారు. ఈ సమావేశంలోసెబ్ డి.ఎస్.పి ఎస్ కృష్ణ కిషోర్ రెడ్డి. సెబ్ సీఐ ఏం సుకన్య. సెబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ సాధన కోసం పోరాటం



గుంటూరు మేజర్ న్యూస్ : డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర్ బాబు ఆంధ్రప్రదేశ్లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ సాధన కోసం పోరాటం చేయటమే కాకుండా, అంబేద్కర్ ఆశయాల కోసం హక్కుల పునరుద్ధరణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పోరాటయోధుడని అన్నారు. పెద్దమక్కెన గ్రామంలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంబేద్కర్ గారికి 27 అడుగుల గుడి కట్టిన ఘనత కూడా డాక్టర్ గోళ్ళమూడి రాజుసుందర్ బాబుకి చెందుతుందని అన్నారు. గుంటూరు నగరమే కాకుండా గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి దళిత యువత అంబేద్కర్ యువత దళిత క్రైస్తవులు అందరు కూడా ఈనెల 27వ తారీకు గుంటూరు రెవిన్యూ కళ్యాణ్ మండపం లో జరిగే రాజసుందర్ బాబు గారి సన్మాన కార్యక్రమానికి కదలిరావాలని దళిత క్రైస్తవ పాస్టర్ల సంఘం నాయకులు పేరుపోగు సురేష్, దొక్కా జార్జి, లోలేర్డు రాజు, సాల్మన్లు తదితరులు మాట్లాడుతూ.... త సంవత్సరం ఆగస్టులో ఆర్ఎస్ఎస్ కు వ్యతిరేకంగా ఢిల్లీ దాకా వెళ్లి మణిపూర్ క్రైస్తవులకి అనుకూలంగా జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసిన దళిత క్రైస్తవ నాయకుడు డాక్టర్ రాజేంద్ర బాబు ఒక్కరే యు సి సి కి వ్యతిరేకంగా 5000 సంతకాలు సేకరించి, భారత లా కమిషన్ కి సమర్పించి, యు సి సి కి వ్యతిరేకంగా బలంగా పోరాడింది డాక్టర్ రాజ సుందర్ బాబు ఒక్కరే పాస్టర్లపై దాడులు పాస్టర్లకు బెదిరింపులు లాంటి సంఘటనల్లో, అక్రమంగా చర్చిలు కూల్చివేత విషయాల్లో కూడా డాక్టర్ గోళ్ళమూడి రాజుసుందర్ బాబు పోరాట సేవలను దళిత క్రైస్తవులందరూ గుర్తుంచుకోవాలని అన్నారు సాయంత్రం నాలుగు గంటలకి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న రెవెన్యూ కల్యాణ మండపంలో జరిగే సన్మాన కార్యక్రమానికి దళిత క్రైస్తవ సోదరులు పాస్టర్లు విశేషంగా కదిలి రావాలని అధిక సంఖ్యలో కదిలి రావాలని కోరారు

# పొన్నూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ధూళిపాళ్ల నరేంద్ర



పొన్నూరు మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రకటించినందుకు తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పొన్నూరు ఐలాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని తమ హర్ష వ్యక్తం చేశారు పొన్నూరు టికెట్ వరుసగా 7వ సారి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పోటీ కు సిద్ధమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గుంటూరు జిల్లా పొన్నూరు నుంచి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పోటీ చేయనున్నట్లు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారు. దీంతో పొన్నూరు నుంచి వరుసగా 7వసారి బరిలో నిలిచిన నరేంద్ర కుమార్, వరుసగా 9వసారిఎన్నికలబరిలోధూళిపాళ్ళ కుటుంబం ఉన్నట్లు అయింది. 30 ఏళ్లుగా ప్రజల్లో ఉంటూ, ప్రజాసమస్యల కోసం పోరాడుతున్న ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వరుసగా అయిదు సార్లు గెలిచి విజయకేతనం ఎగర వేశారు .2019లో ఓడినా ప్రజల మధ్యే ఉంటూ పొన్నూరులో వైసీపీ అరాచకాలు, దోపిడీలపై రాజీలేని పొరాటం చేస్తూ కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టినా, సంగం డెయిరీని టార్గెట్ చేసి వేధింపులకు గురిచేసినా పాడిరైతులు, ప్రజల కోసం ధైర్యంగా నిలబడ్డారు. 2024లో ధూళిపాళ్ళను భారీ మెజారిటీ గెలిపించు కుంటామంటున్న పొన్నూరు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలకు పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు



గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు అన్ని పటిష్ట ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి కి తెలిపారు. శుక్రవారం విజయవాడ లోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి నుండి గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు , రెవిన్యూ , మూడవ విడత రీ సర్వే , ఇనాం అండ్ అసైన్డ్ భూములు, పేదలందరికీ ఇళ్ళ పథకం ఇళ్ళ నిర్మాణాలు, హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్ , ఎన్ఆర్ఈ జిఎస్ , కరువు మండలాల్లో త్రాగునీరు , ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం , ఆరోగ్యం , వైద్యం , కుటుంబ సంక్షేమం , జగనన్న ఆరోగ్య సురక్ష , ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గుంటూరు కలక్టరేట్లోని వీసి సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి , డీఆర్ఓ పెద్ది రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 25 వ తేదిన జరిగే గ్రూప్ 2 పరీక్షలకు 28,209 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇందుకు గాను 56 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు జారీ చేసిన సూచనలను పాటించి ఎలాంటి పొరపాట్లు లేకుండా పరీక్షలు సాఫీగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్ఆర్ఈ జీఎస్ క్రింద వంద రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందని , ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతు అన్నారు. ఇప్పటికే పూర్తి అయిన భవనాలకు విద్యుత్ , వాటర్ సౌకర్యాలు కల్పించి సంబంధిత అధికా రులకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుం దని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జిల్లా కలెక్టర్ వివరించారు. కార్యక్ర మంలో సిపిఓ శేషశ్రీ , ఎస్.ఇ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య, ఎస్.ఇ ఆర్ డబ్ల్యు ఎస్ సురేష్, పీడీ హౌసింగ్ వేణుగోపాల్ , డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ డా. ఈ.అన్నపూర్ణ , ఆర్ బి ఎస్ కె కోఆర్డినేషన్ డా.శ్రావణ బాబు, డిపిఎంఓ రత్నమన్మోహన్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం



పెదకాకాని మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణపై స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకటరసయ్య అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు లేకుండా తగిన చర్యలు తీసుకొనవలసినదిగా వివిధ శాఖల అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఆలయ ప్రాంగణములో దర్శనము తర్వితగతిన ఏర్పాట్లు చేయుటకు క్యూలైనులు విషయములో ప్రత్యేక చర్యలు తీసుకొనవలసినదిగా ఆలయ ఉపకమీషనరు వారిని మరియు పాలకమండలి వారికి తగు సూచనలు చేశారు అనంతరము ఆలయ పరిసర ప్రాంతములు శాసనసభ్యులు పరిశీలించి దేవస్థాన అధికారులకు భక్తుల సౌకర్యార్థము తగు సూచనలు చేశారు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ ఉపకమీషనరు దాసర శ్రీరామ వర ప్రసాదరావు, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, ధర్మకర్తలు గౌరవ శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య గారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసినారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదములను ఆలయ అధికారులు, పాలకమండలి వారు అందజేశారు సమీక్ష సమావేశము నందు రెవిన్యూ, పోలీసు, అగ్నిమాపక, వైద్య, మత్స్య, విద్యుత్, ఎక్సైజ్, పంచాయితీ శాఖల అధికారులు, పెదకాకాని గ్రామ సర్పంచ్, యమ్.పి.టి.సి. జడ్.పి.టి.సి. యమ్.పి.పి. ధర్మకర్తల మండలి సభ్యులు గజ్జల సుబ్బాయమ్మ, కొమ్మూరి శివరత్నాలు, తోట రవీంద్ర, కారంకి శివనాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరరావు, గుమళ్ళ వెంకటరావు, చిడిపూడి అరుణ, పాలడుగు వెంకటేశ్వరరావు, మందాళ్ళ జ్యోతి, క్రాతోతు పార్వతి, ఎఫిషియో సభ్యులు పొత్తూరి లక్ష్మీనారాయణ వర ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

## అలరించిన హరికథాగానం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ అన్నమయ్య అన్నమయ్య కళావేదికపై శ్రీ మద్జాదాదిభట్ల నారాయణ దాస కథాగాన కళాపరిషత్ ఆధ్వర్యంలో శ్రీ నారాయణ దాస 159వ జయంతి, 79వ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన హరికథాగానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటి ఉపాధ్యక్షుడు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ హరికథ భాగవతారిణి జయంతి సావిత్రి తమ గాత్రధారణలో శ్రీరామ జననం కథాగానాన్ని నిర్వహించారు. వయోలిన్పై రవిబాబు, మృదంగంపై యం. నగధరరావు వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభ కర్రా సూర్యనారాయణ దాసు, ఉపాధ్యాయుల రాజరాజేశ్వరి, కర్రా కామేశ్వరిదేవి, గంటా సావిత్రీదేవిలు జయంతి సావిత్రిని ఘనంగా సత్కరించారు.

# విద్యతో పాటు నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలి

మంగళగిరి,మేజర్ న్యూస్: కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రతీ ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సురభి వేడుకలు ఘనంగా ముగిశాయి. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల నుండి ఆయా కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆట పాటలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల కేరింతలతో వర్సిటీ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు నాయకత్వ లక్షణాలను కూడా అలవరచుకోవాలన్నారు. అనంతరం ఆయన అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పలువురు ఆచార్యులకు పురస్కారాలను అందజేశారు.వైస్ చాన్సులర్ డాక్టర్ .పార్థసారధివర్మ మాట్లాడుతూ కెఎల్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో పోటీ పడుతుందన్నారు. పలు రకాల కోర్సులను తాము వినూత్నంగా సమకూర్చి విద్యార్థులకు సులభ రీతిలో భోధనా పద్ధతులను పాటించడం వలన విదేశాలలో సైతం తమ విద్యార్థులు ఇం టర్న్ షిప్ లు పొందుకోవడంతో పాటు విదేశాలలో ఉద్యోగాలను సాదిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు స్నేహపూర్వకమైన విద్యా భోధన చేయడంలో తమ అధ్యాపకులు విజయం సాదించారని అధ్యాపకులను అభినందించారు. స్కిల్ కోర్సులను విద్యార్థులకు నేర్పడంలో దేశంలోనే తమకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ర్యాంకు






వచ్చిందన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలను నేర్పడంలో కెఎల్ యు అధ్యాపకుల తీరును అభినందించారు. పరిశోధనలలో అంతర్జాతీయ స్థాయిలో తమ వర్సిటీకి ప్రత్యేక గుర్తింపు వచ్చింద న్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ చేసిన సర్వేలో ప్రపంచంలోనే టాప్ 2 శాతం గుర్తింపు పొందిన శాస్త్రవేత్తలలో 9 మంది తమ క్యాంపస్ లో ఉన్నారని అన్నారు. పలురకాల జర్నల్స్ లో కొన్ని వందల పరిశోధనా పత్రాలను తమ అధ్యాపకులు ప్రచురించడంలో కెఎల్ యు రికార్డులు సృష్టించిందన్నారు. వంద శాతం ఉద్యోగాల కల్పనకోసం తమ అధ్యాపకులు ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థులను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా పలు కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయడం ద్వారా వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రపంచంలోనే టాప్ 2 శాతం శాస్త్రవేత్తలు గా గుర్తింపు పొందిన కెఎల్ యు ఆచార్యులు డాక్టర్ బి.నాగేశ్వరరావు, డాక్టర్ గంధర్వ షైన్,డాక్టర్ బిటిపి మాధవ్,డాక్టర్ ఎం.జానకిరామయ్య,డాక్టర్ ఎన్.షణ్ముగన్,డాక్టర్ సి.సంతోష్,డాక్టర్ కుమార్ నాయక్,డాక్టర్ అతుల్ మట్టాడ,లోకేంద్ర సింగ్ లకు పురస్కారాలను అందజేశారు. వీరితో పాటు ఉత్తమ ఆచార్య లకుగా ఎంపికయిన 61 మందికి కూడా పురస్కారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్.పార్థసారధివర్మ, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు,అన్ని విభాగాల ప్రిన్సిపల్స్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడికొండలో పెమ్మసాని ఆత్మీయ సమావేశం



తాడికొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన తాటికొండలో గుంటూరు ఎంపీ అభ్యర్థి రేసులో ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. టిడిపి మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పరిచయ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నియోజకవర్గంలోని వివిధ పదవులలో ఉన్న నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ సర్పంచులను పరిచయం చేశారు. ప్రధానంగా అమరావతి రాజధాని ,వైజాగ్ స్టీల్ ప్లాంట్ ,పోలవరం ప్రాజెక్ట్ ,వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన గురించి మాట్లాడారు 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టీ ప్రసన్న, గుంటుపల్లి మధుసూదన రావు, బెల్లంకొండ నరసింహారావు, దనేకుల సుబ్బారావు, నియోజకవర్గంలోని పలువురు టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# జగనాసుర పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకొందాం : కన్నా లక్ష్మీనారాయణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రం గత ఐదేళ్లుగా జగనాసురుడు అనే రాక్షసుడి గుప్పిట్లో చిక్కి విలవిలాడుతోందని , జగనాసురిడి బారినుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని మాజీమంత్రి , టీడీపీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ నెల 28 న తాడేపల్లిగూడెంలో టీడీపీ , జనసేన పార్టీల ఆధ్వర్యంలో జరగనున్న భారీ బహిరంగ సభకు ప్రజాస్వామ్య వాదులంతా తరలిరావాలని ఆయన కోరారు. శనివారం జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో రూపొందించిన ఛలో తాడేపల్లిగూడెం గోడప్రతులను ఆయన ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారా యణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు పాల్గొనే ఈ సభ రాష్ట్ర గతిని మారు స్తుంన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలు , అక్రమాల నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసేందుకు ఒక్కటిగా ముందుకు సాగుతున్న చంద్రబాబు , పవన్ కళ్యాణ్ లకు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు వాక్ స్వంతత్ర్యాన్ని, భావ ప్రకటన స్వేచ్ఛను కోల్పో యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం అంతా అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందని రాష్ట్రంలో మాత్రం జగన్ అరాచక రాజ్యాంగం అమలవుతుం దని ధ్వజమెత్తారు. వైసీపీ నేతల దాష్టీకాలను, దౌర్జన్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజల్ని , ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రం అత్యంత ప్రమాదకర స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు విజన్ , పవన్ కల్యాణ్ పోరాట స్ఫూర్తి రాష్ట్రానికి శ్రీరామ రక్షగా నిలుస్తున్నాయన్నారు. మేధావులు , సంఘ సంస్కర్తలు ఏకతాటిపైకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణకై కలిసి వారితో నడవాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి తాడేపల్లిగూడెంలో జరగబోయే సభకు టీడీపీ శ్రేణులు , జనసైనికులు తరలిరావాలని కన్నా లక్ష్మీనారాయణ కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్ళ వెంకటేష్ , జనసేన పార్టీ నాయకులు సయ్యద్ షర్ఫుద్దీన్ , గద్దం రోశయ్య ,కొలసాని బాలకృష్ణ , నందూరి స్వామి , స్టూడియో బాలాజీ , బాలు , నాజర్ వలి తదితరులు పాల్గొన్నారు

# తరుగు పేరుతో పక్కా దగా.!

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వినియోగదారుని నమ్మకంపైనే ఆధారపడి నడిచే బంగారం నగల తయారీ, విక్రయాల్లో కల్తీ రాజ్యమేలుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పట్టణాల్లో నాణ్యతలేని బంగారం,కాకి బంగారం విక్రయాలతో, కొనుగోళ్లతో ప్రజలు మోసపోతున్నారు. వ్యాపారులు నాణ్యత తక్కువగా ఉన్న బంగారం వినియోగదారులకు అంటగడుతూ.. భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. బంగారు వ్యాపారులు చాలా మంది రసీదులు ఇవ్వకుండా ప్రభుత్వ పన్నులు కూడ ఎగవేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వం ఖజానాకు కోట్లాది రూపాయలు కన్నం పడుతోంది. అంతేకాక వాణిజ్య పన్నుల శాఖ పన్నుల చెల్లింపులోనూ, ఆదాయ పన్నుల చెల్లింపులోనూ, ఎగనామం పెడుతున్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో బంగారం నగల హాల్‌మార్క్ నిర్ణయించే బిఐఎస్ స్టాండర్డ్



బంగారం తనిఖీ కేంద్రం సక్రమంగా పని చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వెరసి కల్తీ ఎక్కువగా ఉండి బంగారం శాతం తక్కువగా ఉన్న నగలు కొనుగోలు చేసి ఈ ప్రాంత ప్రజలు మోసపోతున్నారు. ఒకప్పుడు కులవృత్తికి పరిమితమైన బంగారం నగల తయారీలో వివిధ వర్గాల వ్యాపారులు రంగప్రవేశం చేశారు. దానికి తోడు జిల్లా కేంద్రాల్లో కార్పోరేట్ సంస్థలు వెలిశాయి. దీంతో కులవృత్తిని నమ్ముకున్న కంసాలీలు కూలీలయ్యారు. బహుళజాతి సంస్థలు, పెట్టుబడిదారుల దుకాణాల్లో రోజువారీ కూలీలుగా పొట్టపోసుకుంటున్నారు. కంసాలీల పనితనాన్ని పెట్టుబడిగా పెట్టి వ్యాపారులు సిండికేట్‌గా మారి, దోపిడీకి పాల్పడుతున్నారు. బంగారం తూకంలో కూడ మోసం జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఎక్కడ బంగారం సొత్తు చోరీ జరిగిన ఉమ్మడి జిల్లాలో కొంతమంది వ్యాపారులనే తీసుకువెళ్లడం జరుగుతోంది. తరచూ భారీ ఎత్తున రికవరీలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లాలో బంగారం వ్యాపారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యాపారంలో ఎలాంటి రిజిష్టర్లు నిర్వహించడం లేదని తెలుస్తోంది కల్తీ బంగారంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వచ్ఛమైన బంగారం 24 క్యారెట్లు ఉండి. 100 శాతం ఫిట్‌నెస్ కలిగి ఉండాలి.

# వ్యవసాయ కూలీలకు ఫుల్ డిమాండ్..!!

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో వ్యవసాయ కూలీలకు తీవ్ర కొరత ఏర్పడింది, సాగు విస్తీర్ణం ప్రతి ఏటా పెరుగుతుండటంతో కూలీలు దొరకడం కష్టతరంగా మారింది, దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విత్తనాలు నాటే సమయంలో కూలీలకు డిమాండ్ ఏర్పడటంతో రోజుకు రూ.700 వరకు కూలీ చెల్లించే పరిస్థితులు ఏర్పడ్డాయి, దీనివల్ల వ్యవసాయంలో ఖర్చులు పెరిగి గిట్టుబాటు కాక రైతులు ఆర్థికంగా ఈ ఏడాది వరి విత్తనాలు ఎదబెట్టే సమయంలో వర్షాలు ఎక్కువగా ఉండటంతో రైతులు మళ్లీ నారులు పోయడానికి జిల్లాలో అత్యధికంగా సుమారు లక్షల ఎకరాల్లో సాగవుతున్న పత్తి పంటకు, 3 లక్షల ఎకరాల్లో సాగవుతున్న వరి పంటలకు విత్తనాలు నాటేందుకు, నాట్లు వేసేందుకు కూలీలు దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయంలో అదునాతన యంత్రాలు అందుబాటులో ఉన్నా వాతావరణ పరిస్థితులు సహకరించక పోవటంతో ఈ ఏడాది కూలీలతోనే వ్యవసాయ పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. గత మూడేళ్ల క్రితం వచ్చిన కరోనా ప్రభావంతో పట్టణాలు విడిచి గ్రామాలకు తరలివెల్లిన ప్రజలు పొలం బాట పట్టారు. తమకున్న ఎకరం, రెండెకరాల భూమిని సాగుచేసుకొని పల్లెలోనే బతుకుదామనే నిర్ణయానికి వచ్చారు, వాతావరణం సహకరించడం, సకాలంలో వర్షాలు కురియడంతో నేల తల్లిని నమ్ముకుని పొలం పనులు మొదలు పెట్టారు, ఈ మార్పులతో రాష్ట్ర వ్యవసాయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి, సాగు విస్తీర్ణం పెరుగుతుండటంతో ఒక్క సారిగా కూలీల కొరత ఏర్పడింది, గతంలో కూలీలుగా ఉన్న వారు ప్రస్తుతం స్వయంగా భూములు సాగు చేస్తుండటంతో కూలీలు దొరకని పరిస్థితి ఏర్పడింది, దీంతో విత్తనాలు నాటే సమయం దాటి పోతుందని రైతులు ఆందోళనచెందుతున్నారు. జిల్లాలో అత్యధికంగా సాగవుతున్న లక్షల ఎకరాల పత్తి, నాలుగు లక్షల ఎకరాల్లో వరి పంటలకు కూలీ కష్టాలు ఏర్పడ్డాయి,బుతుపవనాల రాకతో సాగుకు కావల్సినంతగా వ్యవసాయ భూములు తడిసాయి. ఈ సమయంలో పత్తి విత్తనాలు నాటితే మొలకలు బాగావచ్చి పంట ఏపుగా పెరిగే అవకాశాలున్నాయి. కొన్నిచోట్ల వర్షాలు ఎక్కువగా పడి సకాలంలో విత్తనాలు నాటకపోవడం వలన పంటల దిగుబడులు తగ్గే అవకాశాలున్నాయి. పత్తి విత్తనాలను నాటేందుకు ఎలాంటి అధునాతన యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో తప్పని సరిగా మనుషులే నాటాల్సి వస్తుంది. వరి సాగులో డ్రం సీడ్ పద్ధతి చేపట్టేందుకు సరిపడా యంత్రాలు రైతుల చెంత లేకపోవడంతో కూలీలను ఆశ్రయించాల్సి వస్తుంది. సరిపడా కూలీలు లేకపోవడంతో పంటలను సరైన సమయంల్లో సాగుచేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. .గతంలో కూలీలుగా ఉన్న చాలా మంది ప్రస్తుతం తమకున్న ఎకరం, రెండెకరాలను సాగు చేయడం, లేదా కౌలుకు భూమి తీసుకొని సాగు చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. పట్టణాల్లో ఉపాధి కోల్పోయిన యువత పొలంబాట పట్టడంతో సాగు విస్తీర్ణం పెరిగింది. స్వయంగా సాగు పనులు చేపట్టడంతో ముందుగా సొంత పొలంలో పనులు పూర్తయ్యాకే ఇతరుల పొలంలో కూలీలు వెళుతున్నారు, దీంతో ఒక్క సారిగా కూలీల డిమాండ్ పెరిగింది. రోజుకు రూ.700 చెల్లిస్తే కూలీలు పనుల్లోకి వస్తున్నారు, కూలీ కొరత తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తుగా అడ్వాన్స్ ఇచ్చి మరీ వ్యవసాయ పనులకు తీసుకువెళుతున్నారు. దీంతో వ్యవసాయ పనుల్లో ఈ ఏడాది కూలీల డిమాండ్ బాగా పెరిగింది. ఈ ఏడాది 4 ఎకరాల్లో పత్తిపంట సాగు చేపట్టాం, ఇటీవల కురిసిన వర్షాలుకు భూభాగం తడవడంతో విత్తనాలు నాటుతున్నాం, మా గ్రామంలోని కూలీలు ఈ ఏడాది కొత్తగా సాగు పనులు చేపట్టారు, వాళ్ల పొలంలో పనులు పూర్తయ్యాకే ఇతరుల పొలంలో కూలీకి వస్తున్నారు.

# మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నారా లోకేష్



మంగళగిరి,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నారా లోకేష్‌ను మంగళగిరి అభ్యర్థిగా శనివారం ఉదయం తొలి జాబితాలో ప్రకటించడం పట్ల మంగళగిరి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తల ఆనందానికి అవధులు లేవు. మంగళగిరి గౌతమ్ బుద్ధ రోడ్డుపై బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి,హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో 27 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు చేరువ అయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ అత్యధిక మేజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. నారా లోకేష్ చొరవతో దేశం ఆశ్చర్యపడే రీతిలో మంగళగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ నిత్యం పేదలు, మహిళలు,యువతకు అండగా ఉంటున్న నారా లోకేష్‌పై అభ్యర్థి ఎవరైనా గెలుపు మాత్రం టీడీపీదే అని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నారా లోకేష్‌కు పలువురు నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్-2 రాత పరీక్షకు ప్రతిష్ట బందోబస్తు: ఎస్పి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లాలో ఆదివారం జరిగే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 వ్రాత పరీక్ష కు జిల్లాలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, అదే విధంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుంటూరు జిల్లా వ్యాప్తంగా 56 సెంటర్‌లలో సుమారు 28,209 మంది పరీక్షకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం 10:15 గంటల వరకు మాత్రమే అనుమతించబడతారని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్లోకి అనుమతించబడరని చెప్పారు. అదేవిధంగా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు సంబంధించి అనుమతి లేదని తెలిపారు జిల్లా వ్యాప్తంగా సుమారు 240 మంది పోలీసు అధికారులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో రైల్వే స్టేషన్, ఆర్ టి సి బస్ స్టాండ్ మరియు హిందూ కాలేజి కూడలిలో ఎంటి బి సెంటర్ నందు ప్రత్యేక పోలీసు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ముఖ్య సమాచారం కొరకు పోలీసు కంట్రోల్ రూం నెంబర్ 8688831568, మరియు 8688831392 నెంబర్ లకు ఫోన్లు చేసి పరీక్ష వ్రాసే అభ్యర్థులు సహాయం పొందగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ శారదా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవాలు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి అమ్మవారి ఆలయ 58వ ప్రతిష్టా వార్షిక మహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, లక్షకుంకుమార్చన, అష్టావధాన సేవలు నిర్వహించారు. శృంగేరి వేద పండితుల ఆధ్వర్యంలో మహాగణపతి హోమం, శతచండీయాగ సంకల్పం, సప్తశృతి పారాయణం, మహామత్ర అనుష్టానములు, రుద్రాభిషేకం జరిగాయి. సువాసినులచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరిప్రసాద్ పర్యవేక్షించారు.

# నారా లోకేష్ సహకారంతో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



మంగళగిరి,మేజర్ న్యూస్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 50వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. నారా లోకేష్ ను మంగళగిరి అభ్యర్థిగా ప్రకటించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి విజయమూరి ఆషాబాల మాట్లాడుతూ మహిళల్లో ఎనలేని ఆత్మస్థైర్యాన్ని నింపి వారి కుటుంబ అవసరాల కోసం అదనపు ఆర్థిక లాభాలను ఎలా గడించాలో అనే విషయంలో నారా లోకేష్ నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం నియోజకవర్గ మహిళలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. చంద్రబాబు నాయుడు అనుక్షణం రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచిస్తారని యువత, మహిళల అభివృద్ధికి కృషి చేయాలనే తపనతో ఉంటారని తెలిపారు. మహాశక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలోని మహిళలం దరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 'ఆడబిడ్డ నిధి' నుంచి 18 ఏళ్లు దాటిన మహిళలందరికీ నెలకు రూ. 1500లు, 'తల్లికి వందనం' పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికీ ఏడాదికి రూ.15 వేలు, 'దీపం' పేరుతో ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తారని తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం కృష్ణా నది పరివాహక ప్రాంతంలో నిత్యం జరిగే ఇసుక అక్రమ రవాణాను తక్షణమే అరికట్టాలని మండల టిడిపి నేతలు డిమాండ్ చేశారు శనివారం ఈ మేరకు ఉద్దండరాయునిపాలెం బోరిపాలెం రాయపూడి ఇసుక రేవుల వద్దకు వెళ్లి అక్రమ ఇసుక రవాణా పాల్పడుతున్నట్లు గమనించారు దీంతో మండల టిడిపి నేతలు సిఐకి అక్రమార్కులపై ఫిర్యాదు చేశారు అనంతరం తాసిల్దార్ సుధీర్ వద్దకు వెళ్లి అక్రమ రవాణా తో ప్రభుత్వ ఖజానాకు గండిపడుతుందని అధికారులు మొద్దు పోతున్నారని ఆరోపించారు తక్షణమే ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుట్టి చంద్రం టిడిపి సీనియర్ నేతలు షేక్ సాహెబ్ జాన్ కాటా అప్పారావు కట్టా నరసింహారావు తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు

# తెనాలి తెదేపాలో రగిలిన జ్వాలలు

తెనాలి,మేజర్ న్యూస్:తెదేపా-జనసేన 2024 సార్వత్రిక ఎన్నికల్లో శాసన సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థుల ఉమ్మడి జాబితా శనివారం నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ విడుదల చేసారు. అయితే తెనాలి తెదేపా,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నాదెండ్ల పేరు ఖరారు చేశారు. తెదేపా సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరును ప్రకటించకపోవడంతో ఐ-టీడీపీ నేతలు రాజీనామాల పర్వం మొదలైంది. ఇదిలావుండగా నాదెండ్ల మనోహర్ కు ఆలపాటి వర్గం సహకరిస్తుందా లేదా అన్న విషయం క్వశ్చన్ గా మిగిలింది. మొదటి నుంచి తెనాలి సీటుపై ఆశలు పెట్టుకుని నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తు ఇటీవల మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాదయాత్ర కూడా చేశారు. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు,జనసేన అధినేత ఉమ్మడిగా తీసుకున్న నిర్ణయం అవడంతో నాదెండ్లకు తెదేపా నేతల నుండి సహకారం ఉంటుందన్న ఆరోపణలు కూడా వినపడుతున్నాయి.

**సంబరాలు చేసుకున్న జనసేన శ్రేణులు**

తెదేపా-జనసేన తెనాలి ఉమ్మడి అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ పేరును ఖరారు చేయడంతో జనసేన శ్రేణుల్లో జోష్ నింపింది. శనివారం తెనాలిలో జనసేన నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్వయంగా నాదెండ్ల మనోహర్ సతీమణి కూడా సంబరాల్లో పాల్గొని జనసేన శ్రేణులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గౌరి శంకర్ మీడియాతో మాట్లాడుతూ మొదటి నుంచి రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ తర్వాత నాదెండ్ల మనోహర్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీకి సేవ చేస్తున్నారని మేమనుకున్న విధంగానే తెనాలికి ఉమ్మడి అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ ను ప్రకటిస్తారనుకున్న విషయం తెలిసిందే అయితే ఉమ్మడిగా తీసుకున్న నిర్ణయాన్ని మేము స్వీకరిస్తున్నామని అందుకు ఇరు పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి సీటు రాలేదన్న విషయం పక్కన పెట్టి ఇరు పార్టీల పెద్దలు తీసుకున్న నిర్ణయానికి తెనాలిలో తెదేపా-జనసేన నాయకులు, శ్రేణులు కలసి పని చేసి నాదెండ్ల మనోహర్ గెలిపించుకుంటామన్నారు.

**ఆలపాటి చూపు ఎటువైపు...**

మొదటి నుంచి తెలుగుదేశం పార్టీని నమ్ముకుని పని చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు సీటు లేకపోవడంతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ చూపు ఎటువైపు ఉందో అని తెనాలి ప్రాంత ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇండిపెండెంట్ అయిన బరిలోకి దిగితారన్న వార్త జోరుగా వినపడుతుంది. అంతేకాకుండా పార్టీ మారతారన్న ఆలోచనలో కూడా ఉన్నట్లు తెలుస్తుంది. మొదటి నుంచి పార్టీకి వీరవిధేయుడిగా ఉంటూ పార్టీ పెద్దలు నిర్ణయించిన కార్యక్రమాల్లో ఆరుపదుల వయసు దాటినా కూడా లెక్కచేయకుండా చురుగ్గా పని చేస్తూ వచ్చారు. ఇలాంటి నమ్మకమైన నాయకుడికి రాష్ట్రంలో ఎక్కడ సీట్ లేక పోవడం తెనాలి తెదేపా శ్రేణులు,తెదేపా సీనియర్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదేమైనప్పటికి నారా చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయానికి ఆలపాటి కట్టుబడి ఉంటాడా లేదా అన్నది కొన్ని రోజుల్లో తెలుస్తుంది.

**2024లో పక్కాగా శివన్న ఎమ్మెల్యే అంటున్న వైసీపీ నేతలు**

2024 సార్వత్రిక ఎన్నికల్లో అన్నాబత్తుని శివకుమార్ ఎమ్మెల్యేగా గెలుస్తారని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ ఐదేళ్లల్లో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలే మాకు విజయాలకు బావుటా అని అంటున్నారు. అంతేకాకుండా కరోనా సమయంలో తెనాలి ప్రాంత ప్రజలకు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎన్నో ప్రాణాలు నిలిపారని,సమస్య వచ్చిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎంతోమంది నిరు పేదలకు మద్దతుగా నిలుస్తూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇళ్ల పట్టాల పంపిణీ తదితర అంశాలు గెలుపుకు దారితీస్తాయంటున్నారు. రెండు పార్టీలు విడివిడిగా వచ్చిన కలసి వచ్చిన వైసీపీదే గెలిపు ఖాయమంటున్నారు. మొదటి నుంచి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి సీట్ లేదన్న విషయం మేము చెబుతూనే ఉన్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి తీసుకు వచ్చిన సంస్కరణలే పార్టీకి అండగా ఉంటాయని దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ అమలుపరచారన్నారు. ఇలాంటి అంశాలు వైసీపీకి కలసి వస్తాయంటున్నారు. ఖచ్చితంగా 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఫామ్ చేస్తుందని చెబుతున్నారు.

# ఘనంగా లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య కళ్యాణం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం, రెడ్డిపాలెం గ్రామంలో "శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి" కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి పార్టీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ విచ్చేశారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వార్ల ఆశీస్సులు స్వీకరించారు. కార్యక్రమంలో గుంటూరు రూరల్ మండల మరియు రెడ్డిపాలెం గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఈవీఎంల నోడల్ అధికారి జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్ తెలిపారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా ఎన్నికల అధికారి రాజాబాబు ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) మొదటి, రెండవ స్థాయి రాండమైజేషన్ ప్రక్రియ ట్రయల్ రన్ ప్రక్రియ ప్రత్యక్షంగాను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈవీఎం నోడల్ అధికారులు నాగేశ్వరరావు నాయక్, మార్కెటింగ్ అధికారి నిత్యానందం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర నాయక్ మాట్లాడుతూ మొదటి స్థాయి రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలైన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్‌లను ఆయా శాసనసభ నియోజకవర్గాలకు అవసరమైనన్ని కేటాయింపు జరుగుతుందన్నారు. రెండవ స్థాయి రాండమైజేషన్లో సంబంధిత శాసనసభ నియోజకవ ర్గాల రిటర్నింగ్ అధికారులు వారికి కేటాయించిన ఈవీఎంలను వారి పరిధిలో గల పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించడం జరుగుతుందన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి రిటర్నింగ్ అధికారి జిల్లా ఎన్నికల అధికారి ఒకరే అయినందున వారు రెండవ రాండమైజేషన్లో పార్ల మెంటు నియోజకవర్గంలోని శాసనసభ సెగ్మెంట్లకు కేటాయించిన ఈవీఎంలను వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు కేటాయిస్తారన్నారు. రెండవ స్థాయి రెండవ మజేషన్ ప్రక్రియను కూడా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. రాండమైజేషన్ ప్రక్రియ జరిగే సమయంలో ఏ రౌండ్ లో అందరూ కలిసి ఏకాభిప్రాయంతో అంగీకరించి నిర్ధారిస్తారో దాని ప్రకారం ఈవీఎంల కేటాయింపు జరుగుతుందన్నారు. మొదటి, రెండవ రాండమైజేషన్ లు ఏ సమయంలో చేయాలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేస్తారన్నారు. ప్రతి ఒక్క యూనిట్ను సాంకేతిక నిపుణులు అన్ని విధాల పరీక్షించి పనిచేస్తున్నాయని ధ్రువీకరించడం జరిగిందన్నారు. ఒకవేళ పోలింగ్ సమయంలో ఈవీఎంలు పనిచేయక పోతే బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్‌తో సహా వివి ప్యాట్‌ను కూడా మార్చాల్సి ఉంటుందన్నారు. ఒక వేళ వివీపాడ్ మాత్రమే పనిచేయక పోతే అది ఒక్కటే మారిస్తే సరిపోతుందన్నారు. రాండమైజేషన్ ద్వారా కేటాయిస్తున్న ఈవీఎంలకు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివీ ప్యాట్‌లకి క్యూఆర్ కోడ్లు ప్రత్యేకంగా విక్షిప్తమై ఉంటాయన్నారు. రాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యాక ఏ ఈవీఎంలు ఏ ఏ శాసనసభ నియోజకవర్గానికి కేటాయించారు, ఏ పోలింగ్ కేంద్రానికి కేటాయించారో వాటి వివరాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలన్నారు. రిజర్వ్ లో ఉంచిన ఈవీఎంలను ప్రత్యేకంగా స్ట్రాంగ్ రూములలో భద్రపరచాలన్నారు. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ ఏఆర్ఓ, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు మాట్లాడుతూ రాండమైజేషన్ ప్రక్రియ జరుగుతున్న సమయంలో ఏ రౌండ్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులందరికీ ఏకగ్రీవంగా ఆమోదం ఉంటుందో దాన్నే నిర్ధారించి ఆ ప్రకారంగా ఈవీఎంలను శాసనసభ నియోజకవర్గాలకు గానీ పోలింగ్ కేంద్రాలకు గాని కేటాయించాల్సి ఉంటుందని ఆ విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులలో విశ్వాసం నింపాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి మచిలీపట్నం పార్లమెంటు ఏఆర్ఓ, గన్నవరం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు రిటర్నింగ్ అధికారులు వాణి, పద్మావతి, రాజు, పెడన అవనిగడ్డ ఆర్వోలు పి.వెంకటరమణ, బాలసుబ్రమణ్యం పలువురు ఏఆర్వోలుగా ఉన్న తహసీల్దారులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా గ్రూప్ 2 స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు

## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అభ్యర్ధులు మాల్ ప్రాక్టీస్ కి పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. ఫిబ్రవరి 25న తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఏ.పీ.పీ.ఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రూప్ 2 స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలకు జిల్లాలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తెలిపారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా 51 పరీక్షా కేంద్రాలలో మొత్తం 17241 మంది అభ్యర్థులు గ్రూప్ 2 ఫిలిమ్స్ పరీక్షలు వ్రాయుటకు హాజరుకానున్నారన్నారు. దానికి అనుగుణంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులంతా ముందస్తుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకొని, పరీక్ష రాయాలని పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కావున ఎటువంటి జిరాక్స్ సెంటర్స్, నెట్ సెంటర్స్, ఇతర దుకాణాలు మూసి వేయడం జరుగుతుందని ఎవరైనా నిబంధనలు విస్మరిస్తే చర్యలు తప్పవని తెలిపారు. బిఎస్పీ తో కలిపి ఇతర పోలీసు అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. ఎలాంటి అవకతవకులకు తావు లేకుండా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతా పరీక్ష రాయాలని ఎస్పి తెలిపారు.

# ఓపి వైద్య సేవలు అందించడంలో మొదటి స్థానంలో కృష్ణాజిల్లా



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఇప్పటివరకు నిర్వహించిన 211 క్యాంపుల్లో సరాసరి ఓపి వైద్య సేవలు అందించడంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రూప్– 2 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ, రీ సర్వే, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ వారి ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ సిఎస్ విసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం జిల్లాలో గ్రూప్ 2 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణకు 51 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, జిల్లాలో మొత్తం 17,241 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ప్రగతికి సంబంధించి జిల్లాలో ఇప్పటిదాకా 211 క్యాంపులు నిర్వహించగా 1,03,826 మందికి ఓపీలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఒక్కో క్యాంపులో సరాసరి ఓపి 492 మందితో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కంటి వెలుగు కింద 10,296 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడతలో 3,028 మందికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించగా, 2,035 మందికి కేట్రాక్ట్ సర్జరీలు, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందించినట్లు తెలిపారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ క్రింద ఉచిత వైద్యం ప్రభుత్వం 25 లక్షల వరకు పెంపు చేసిందన్నారు. కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేసినట్లు, ప్రతి కుటుంబంలో కనీసం ఒక్కరైనా ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద జిల్లాలో జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు పెండింగ్ లో వున్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ వారంలోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో ఏడాది 68 లక్షల పని దినాలు కల్పించే లక్ష్యంతో ఇప్పటివరకు 67.30 లక్షల పని దినాలు కల్పించి 98.97 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. 11,847 కుటుంబాలకు వంద రోజులు పని దినాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో మూడవ దశ రీ సర్వే ప్రగతికి సంబంధించి 131 గ్రామాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం పురోగతి సంబంధించి జిల్లాలో 282 గ్రామ సచివాలయ భవనాలు నిర్మించే లక్ష్యంతో ఇప్పటివరకు 203 భవనాలు పూర్తిచేసి అప్పగించగా, వాటిల్లో 148 భవనాలను ప్రారంభించినట్లు, మరో 14 ప్రారంభానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. 172 ఆర్బికే భవనాలకు గాను, 122 పూర్తి చేసి అప్పగించగా, వీటిల్లో 84 భవనాలు ప్రారంభించినట్లు, మరో 8 ప్రారంభానికి సిద్ధం చేశామన్నారు. 123 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలు నిర్మాణ లక్ష్యంతో 72 భవనాలు పూర్తి చేసి అప్పగించగా, వాటిలో 47 ప్రారంభం కాగా, మరో అయిదు భవనాలు ప్రారంభానికి సిద్ధమయ్యాయి అన్నారు. డిఆర్ఓ కే. చంద్రశేఖర రావు, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వేంకటేశ్వర రావు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గీతాబాయి, డ్వామా పిడి జివి. సూర్యనారాయణ, ఎస్ఈ పి ఆర్ విజయకుమారి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నెహ్రూ యువజన కేంద్రం మచిలీపట్నం వారి ఆధ్వ ర్యంలో పలు క్రీడా పోటీ లు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రి కళాశాలలో నె హ్రూ యువజన కేంద్రం మచిలీపట్నం వారి ఆధ్వ ర్యంలో శుక్రవారం విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. విద్యార్థిని, విధ్యార్థులకు విడివిడిగా కబాడ్డీ, పరుగు పందెం, కో కో, వాలీబాల్ పోటీలను నిర్వహించి ఓటు పై అవగాహన కల్గించారు. ఈ పోటీలలో డిగ్రి ప్రథమ సంవత్సరం బిఎ చదువుతున్న గాజుల మురళీ కృష్ణ ఆత్మహత్యకు సిద్దమవుతున్న ఒక మహిళను ఆత్మహత్య చేసుకోకుండా పోలీసుల సహాయంతో నిరోదించడంతో సఫలమైనందుకు నెహ్రూ యువజన కేంద్రం కో ఆర్డినేటర్ దావు శ్యామ్ బాబు, కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సోసైటీ కృష్ణాజిల్లా వైస్ చైర్మన్ వంగర శేషగిరిరావులు మెమోంటో, దుసా లువాతో సత్కరించారు. బాలమురళి భావి తరాలకు ఆదర్శం అని ఇటువంటి పరిస్థితి భవిష్యత్తులో ఎవరికి ఎదురు కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజనాల అక్కారావు, ఎన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ నాగరాజు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి వీరకుమారితో పాలు ఇతర అధ్యాపకులు, విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా 33 వ వారం పూర్తి చేస్తున్న అన్నదానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 33 వ వారం అన్నసంతర్పణ కార్యక్రమం ముగిసింది. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రతి శనివారం వంతెన సెంటర్‌లోని పెట్రోల్ బంక్ వద్ద గరికిపాటి రామ్, వివేక్, మిత్ర బృందం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా దాసరి సుబ్బు, మన్విత‌ల పెళ్ళి రోజును పురస్కరించుకుని వారి ఆర్థిక సాయంతో గరికిపాటి రామ్ వివేక్‌ల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించగా 250 మంది నిరుపేదలు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బొప్పన బాబు, తోట ఆంజనేయులు, గుడివాక రామాంజనే యులు, మాదివాడ కుటుంబరావు, తుంగల నరేష్ లతో పాటు పలువురు జనసైనికులు వారి సేవలందించారు.

## క్వింటాకి రూ.5440/- చొప్పున శెనగలు కొనుగోలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏ.పి.మార్క్ ఫెడ్, జాతీయ సంస్థ నాఫెడ్ తరఫున ఎన్.టి.ఆర్. జిల్లాలో 2023-24 సంవత్సరంలో రబీ సీజన్లో రైతులు పండించిన శెనగలకు మద్దతు ధర క్వింటాకి రూ.5440/- చొప్పున రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ నిర్ణయించారు. కావున ఈ-క్రాప్‌లో శెనగ పంటను ఇప్పటికే నమోదు చేసుకున్న రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మదలచిన యెడల తమ సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్ళి తమ పేర్లను సియం యాప్ లో తేది 27-02-2024 నుండి నమోదు చేసుకోవాలి. ఇతర వివరాలకు తమ సమీప రైతు భరోసా కేంద్రాలను సంప్రదించవలసినదిగా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 44వ డివిజన్ రుస్తుం బాధ పార్క్ వెనక వై జంక్షన్ మత్స్యశాఖ ఆఫీసు రోడ్డు కల్వర్టులు దెబ్బతిని రాక పోకలకు ప్రయాణికులకు ఇబ్బంది గురి చేస్తున్న వైనం అలాగే రోడ్డు మీదకు మురుగునీరు ప్రవహిస్తున్న తీరుపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బండి రామకృష్ణ డిమాండ్ చేశారు.

## నిరుపేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** నిరుపేద విద్యార్థులకు ప్రవాస భారతీయులు ఎన్. కుమార్.. అనిత దంపతులు తమవంతుగా సాయమందించారు. అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న చల్లపల్లి మండలం యార్లగడ్డకు చెందిన ఎన్నారైలు తమ కుమార్తె భూమి మొదటి పుట్టినరోజు సందర్భంగా రూ.3.50లక్షలతో 50 సైకిళ్లు విద్యార్థులకు అందచేశారు. శనివారం చల్లపల్లి రాజా హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాదాతలు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలనీ, పాఠశాలకు.. తదుపరి కళాశాల విద్యాభ్యాసానికి సకాలంలో వెళ్లేందుకు సైకిళ్లు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పెద్దలు అర్జా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ, విద్యలో అత్యుత్తమ ప్రతిభ చూపి ఉన్నతులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్. సుదర్శన ప్రసాద్, ఇన్చార్జి రేణుప్రసాద్, దోనేపూడి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి లోక్ ఆదాలత్ దోహదం



**గుడివాడ, మేజర్ న్యూస్:** లోక్ అదాలత్ ద్వారానే కేసులు సత్వరం పరిష్కారం అవడంతో పాటు కక్షీ దారులకు డబ్బు, సమయం ఆదా అవుతున్నట్టు న్యాయమూర్తులు పూర్ణిమ, గాయత్రి, నాగలక్ష్మి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి వారు మాట్లాడారు. లోక్ అదాలత్ లో రాజీపడి కేసులను ఇతర ఏ కోర్టుల్లోనూ అప్పీల్ చేసుకునే వీలులేదన్నారు. లోక్ అదాలత్ పై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సుప్రీం కోర్టు సూచనలతో మార్చి 3న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మలచర్ల శ్రీనివాస్, లోక్ అదాలత్ కమిటీ సభ్యులు మురళి, రహ్మాతుల్లా, చోరగుడి కుటుంబరావు, మహ్మద్ రఫీ, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

# కొల్లు రవీంద్ర పై మరోసారి మండిపడిన మాజీ మంత్రి పేర్ని నాని

- ఎన్నికలకు ముందు దొంగ శంకుస్థాపనలు మీవా మావా అంటూ ప్రశ్న
- మావి పనులతో ప్రారంభం అయ్యే శంకుస్థాపనలు
- మీవి మడత పెట్టి పక్కన పెట్టే శంకుస్థాపనలు అంటూ ఎద్దేవా



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు శాసనసభ్యులు రాష్ట్ర మాజీ మంత్రి పేర్ని నాని టిడిపి నాయకులు, రాష్ట్ర మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పై మరో మారు విరుచుకుపడ్డారు. ఘాటైన వ్యాఖ్యలు పదునైన పదాలతో గత ప్రభుత్వంలో మాజీ మంత్రి కొల్లు ఆధ్వర్యంలో జరిగిన వైఫల్యాలను ఎండ గట్టారు. అబద్ధాలు ఆడటం... చేతకాని పనులు చేపట్టడం... మీకే సాధ్యం తప్ప మాకు వంట పడవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిలకలపూడి రైల్వే స్టేషన్ సమీపంలోని చైతన్యనగర్ లో రాష్ట్ర కాపు సంక్షేమ సంఘం భవనం నిర్మాణం కోసం ఆనాడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన చేసి వదిలేసిన శిలాఫలకం వద్ద జరిగిన మీడియా సమావేశంలో పేర్ని నాని మాట్లాడుతూ నవీన్ మిట్టల్ కాలనీ లో ఎలక్షన్ కి 15 రోజులు ముందు కాపు భవనం అని 2 కోట్ల నిధులతో దొంగ శంఖుస్థాపన లు చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. మచిలీపట్నం వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్ని కిట్టు ముఖ్యమంత్రితో మాట్లాడుకొని నిధులు మంజూరు చేయించుకొని పనులు ప్రారంభిస్తే వాటిని దొంగ సంతకాలు అని చేస్తున్న నీచమైన రాజకీయం కొల్లుది అన్నారు. నా తండ్రి కానీ,నేను కానీ నా కొడుకు కానీ నీలా ఎప్పుడు ప్రజలను మోసం చేయలేదు అన్నారు. చెరువు లో కాపు భవనం కడతాను అని చెప్పి శంఖుస్థాపన చేసి గాలికి వదిలేసిన ఘనుడు కొల్లు రవీంద్ర అన్నారు. వున్నది చెప్పడం, చేయగలిగిందే చెప్పడం తప్పితే మా కుటుంబానికి మరొకటి తెలియదు అని అన్నారు.

# గ్రామాలను సైతం.. పట్టణాలకు ధీటుగా అభివృద్ధి : ఎమ్మెల్యే



**చందర్లపాడు, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** మండలంలోని "ఏటూరు" గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 87 శాతం గృహాలకు సంక్షేమ పథకాల ద్వారా మంచి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలకు సాధ్యం కాని రీతిలో సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో రూ.2.50 లక్షల కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు స్థానికంగా గ్రామ సచివాలయం భవనాలు, రైతు భరోసా కేంద్ర భవనాలు, వైయస్ఆర్ విలేజ్ హెల్త్ సెంటర్లు నిర్మాణం చేసి విస్తృతమైన సేవలు అందిస్తూ.. గ్రామాలను సైతం పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రజలు మద్దతు పలికి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నాని చొరవతో రూ.26కోట్లతో సీసీ రోడ్లు



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కొడాలి నాని చొరవతో గుడివాడ కు మహర్దశ పట్టుకుందని వైసీపీ పట్టణ అధ్యకులు గొర్ల శ్రీను చెప్పారు. రూ. 26కోట్లతో మంజూరైన కాంక్రీట్ రోడ్లకు పార్టీ నాయకులతో కలిసి భూమిపూజ చేసి, నిర్మాణ పనులు ప్రారంభించారు. 4వ వర్డులోని చిన్నకార్ల స్టాండు వద్ద రూ. 83లక్షలు, 17వ వార్డులోని గుడ్ మన్ పేట వాటర్ ట్యాంకు వద్ద రూ. 82లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండలి హనుమంతరావు, మున్సిపల్ ఎంఈ విజయదుర్గ, డీఈఈ ప్రవీణ్, నందివాడ ఎంపీపీ ఆదాం, నాయకులు మలిరెడ్డి రవి, పాలేటి చంటి, వెంపటి సైమన్, నీలాకాంత్, షేక్ బాజ్జీ, శేఖర్, చింతల భాస్కర్, నరసింహారావు, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# సొంత మనుషులే జగన్‌ను నమ్మే పరిస్థితి లేదు




**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** సొంత మనుషులే జగన్ ను నమ్మే పరిస్థితి లేదని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వరావు అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఉండవల్లి లో శనివారం మొదటి లిస్టులోనే తనుకు టికెట్ కేటాయించినందుకు ఉమా ధన్యవాదాలు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్ , చంద్రబాబు కలిసి ఉండవల్లిలో మొదట మొదటి లిస్ట్ కే వైసీపీ భయపడు తుం పట్టుకుందని,175 నియోజక వర్గాల్లో గెలుస్తాం అంటున్న జగన్ మోహన్ రెడ్డి అభ్యర్థుల పేర్లు నేటి వరకు ప్రకటించలేక పోయాడని పేర్కొన్నారు.అన్ని నియోజక వర్గాల్లో పోటీ చేయటానికి అభ్యర్థులు ఉన్నారా? వైసీపీ తరుపున ప్రస్తుతం పోటీ చేసే అభ్యర్థుల కరువయ్యారని, నీ టికెట్ వద్దు-నీ పార్టీ వద్దని చాలా మంది నాయకులు వెళ్లిపోతున్నార ని అన్నారు.వైసీపీ కి ముందుగానే ఓటమి అర్థం అయిపోయిందని,2014 లో టీడీపీ, బిజెపి,జన సేన కలిసి పోటీ చేశాంమని,42 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర లో టీడీపీ అనేక మార్లు పొత్తులు పెట్టుకుందని జగన్ లాగా చీకటి పొత్తులు టీడీపీ ఎప్పుడు పెట్టు కోలేదని తెలిపారు.వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యం అని, పవన్ ఎప్పుడో చెప్పారని,మేము పొత్తు పెట్టుకుంటే వైసీపీ నాయకులకు వచ్చిన నొప్పి ఎంటని ప్రశ్నించారు.సింగిల్ గా వెళ్తాం అంటున్నా వైసీపీ కి, అభ్యర్దులు లేకుండా పోయారని,మా పొత్తులతో తాడేపల్లి ప్యాలెస్ గజ గజ వణికిపోతుందని, చేతకాని మాటలు మాట్లాడటం మానుకోవాలని పలికారు. మా పొత్తుల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ లేదని, రాష్ట్ర అభివృద్ధి తలకిందులైందని, ఈ పరిస్థితి వైసీపీ వల్లనే ఏర్పడిందని తెలిపారు. పశ్చిమ లో అవినీతి చేసిన మాజీ మంత్రి వెల్లంపల్లి నీ సెంట్రల్ కి ట్రాన్స్ఫర్ చేసారని,పశ్చిమ లో తీవ్ర అవినీతి చేశారని,ఇప్పటికే వెల్లంపల్లి నియోజకవర్గం లో చందాలు ప్రారంబించారని తెలిపారు.చందాల శ్రీను సెంట్రల్ లో దందాలు మొదలుపెట్టేశాడని, నియోజక వర్గ ప్రజలు ఇప్పటి వరకు ఇలాంటి వ్యక్తి నీ చూడలేదని,రైతు మార్కెట్ లో ఒక్కో షాప్ నుండి 2 లక్షలు డిమాండ్ చేస్తున్నారు .లేకుంటే పార్టీ లో జాయిన్ అవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని,అధికారులు అనవసరం గా అధికార పార్టీ ల ఒత్తిళ్ల కు లోంగవద్దని,భవిష్యత్ లో ఇబ్బందులకు గురి అవుతారని,చట్ట ఉల్లంఘన కి పాల్పడవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్నికల వ్యయ నిర్వహణ విధులను

# నిష్పక్షపాతంగా, నిబద్ధతతో నిర్వర్తించాలి



- సరైన విధంగా రోజువారీ నివేదికలు సమర్పించడం ముఖ్యం
- అధికారుల మధ్య బృంద స్ఫూర్తి, సమన్వయం కీలకం
- ఈఈఎం శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు

**ఎన్‌టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ స్ఫూర్తితో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల వ్యయ నిర్వహణ (ఈఈఎం) విధులను నిష్పక్షపాతంగా, నిబద్ధతతో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు.

శనివారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి ఎన్నికల వ్యయ నిర్వహణపై ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్, అకౌంటింగ్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎన్నికల వ్యయ నిర్వహణకు సంబంధించిన బృందాల విధులకు సంబంధించిన విధివిధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివేదికలు సమర్పించాల్సిన తీరు తదితరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నగదు, మద్యం, విలువైన వస్తువులు, డ్రగ్స్ తదితరాలను సీజ్ చేయడానికి సంబంధించిన నిబంధనలతో పాటు ఎన్నికల నైతిక నియమావళి (ఎంసీసీ) ఉల్లంఘనల విషయంలో వివిధ బృందాలు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈఈఎం బృందాలు విధులపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకొని బృంద స్ఫూర్తితో సమన్వయంతో పనిచేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. థియరీతో పాటు ప్రాక్టికల్ పరిజ్ఞాన సముపార్జన ప్రధానమన్నారు. వివిధ బృందాలు జిల్లా నోడల్ అధికారులకు రోజువారీ నివేదికలను సరైనవిధంగా పంపించడం అత్యంత ప్రధానమని స్పష్టం చేశారు. ఎన్నికలను సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించే క్రమంలో ఈసారి కొత్తగా ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్)ను ఈసీఐ రూపొందించినట్లు తెలిపారు. ఈ ఆన్‌లైన్ వేదిక వినియోగంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల అధికారులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమష్టిగా పనిచేసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహిద్దామని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీసీపీ కృష్ణకాంత్ పటేల్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, ట్రైనర్ చక్రపాణి, ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, పి.సాయిబాబు, కె.మాధవి, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



# గుడివాడ బరిలో వెనిగండ్ల రాము

### సీటును ఖరారు చేసిన చంద్రబాబు

### పట్టణంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు





**గుడివాడ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం - జనసేన ఉమ్మడి అభ్యర్థిగా గుడివాడ బరిలో ఎట్టకేలకు వెనిగండ్ల రాము నిలిచారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అమరావతిలో శనివారం ప్రకటించిన ఉమ్మడి జాబితాలో వెనిగండ్లకు గుడివాడ సీటు ఖరారు చేస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. విషయం తెలిసిన వెంటనే తెలుగు తమ్ముళ్లు సంబరాల్లో మునిగిపోయారు. తెలుగుదేశం గుడివాడ ఇంచార్జ్ గా ప్రస్తుతం వెనిగండ్ల రాము కొనసాగ టమేగాక అందరినీ కలుపుకొని ప్రచారంలో దూసుకెళ్తున్నారు. 2నెలల క్రితం రావిని తప్పించి ఇన్చార్జిగా పార్టీ బాధ్యతలను వెనిగండ్లకు అప్పజెప్పారు. ఈ పరిణామంతో రావి వర్గం అసంతృప్తి కి గురైనా ఎమ్మెల్సీ వంటి పదవులను ఇస్తామంటూ సముదాయించడంతో రావి వర్గం కూడా 2నెలలుగా వెనిగం డ్ల వెంటే ప్రచారంలో పాల్గొంటు న్నారు. గుడివాడ సీటు అప్పుడే వెనిగండ్లకు ఖరారైనా అధికారికంగా ఇప్పుడు ప్రక టించడంతో అనుమానపు మబ్బులు వీడాయి. పార్టీ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు ఎమ్మెల్యే సీటు ప్రకటించడం పట్ల తెలుగు తమ్ముళ్లు సంబ రాలు చేసుకున్నారు. వెనిగండ్ల మాట్లాడుతూ గుడివాడలో టీడీపీని గెలిపించి చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు గిఫ్టుగా ఇస్తామన్నారు. రావి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి, ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి వెనిగండ్ల గుడిలో ప్రత్యేక పూజల నిర్వహించి మిఠాయిలు పంచారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు వెనుగండ్ల ఇంటికి వెళ్లి అభినందనలు తెలియజేశారు.

# వైసీపీ విస్తృతస్థాయి మండల సమావేశం





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కమ్యూనిటి హాల్‌లో శనివారం జరిగిన జి కొండూరు మండల వైస్సార్సీపీ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం, మైలవరం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి సర్నాల తిరుపతి రావు పరిచయ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆత్మీయ సమ్మేళనంలో సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ నా తల్లిదండ్రులు జన్మనిస్తే.. మైలవరం నియోజకవర్గ ప్రజలు రాజకీయ జీవితాన్ని ఇచ్చారు మైలవరం జడ్పీటీసీ గా గెలిపించారు నన్ను నమ్మి నా ప్రయాణంలో నన్ను స్థాయికి చేర్చిన జగన్మోహన్ రెడ్డికి , పార్టీ నేతలకీ, కార్యకర్తలకు రుణపడి ఉన్నానుమైలవరం నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయిలో హల్ చల్ నా పేరు మారుమోగుతుంది , దానికి ప్రధాన కార ణం సామాన్యుని నన్ను కార్యకర్తగా మొద లుపెట్టి, నాయ కునిగా నాకు గు ర్తింపు వచ్చిందంటే అదంతా జగనన్న, మీరు పెట్టిన భిక్ష. రానున్న ఎన్నికల్లో మనం ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీని మర లా విజ యం సాధించే విధంగా అందరం కష్టపడి పని చేద్దాం అంటూ పిలు పు నిచ్చారు ఎంపీ అభ్యర్థిగా కేసినేని నాని, మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరొ కసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కీలక నేతలు,పార్టీ ముఖ్య పెద్దలు , కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.. కేరింతలు పెడుతూ కరతాళ ధ్వనులతో జగన్మోహన్ రెడ్డి ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, సర్నాల తిరుపతి రావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ తమ మద్దతు తెలియపరచారు.

## లేగదూడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్:** లేగదూడల పట్ల పాడి రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా ఉపసంచాలకులు డాక్టర్ కె.శ్రీనివాసరావు సూచించారు. చల్లపల్లి మండలం యార్లగడ్డలో శనివారం పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగదూడల అందాల పోటీలు, పశుకృత్రిమ గర్భాధారణ కార్యక్రమం నిర్వహించారు. పోటీల్లో 35 లేగదూడలు పాల్గొనగా, అందాల పోటీలో విజేతలకుబహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగభూషణబాబు, చల్లపల్లి ఏడీఏ డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ, చల్లపల్లి, మోపిదేవి మండలాల పశువైద్యాధికారులు డాక్టర్ పి. మనోజ్, డాక్టర్ ఎం. నందకిషోర్ వైద్యులు పాల్గొన్నారు. యేలిశెట్టి కోటేశ్వరరావు, యార్లగడ్డ గోపాలరావు, తాతా వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావుల లేగదూడలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించాయి.

## పాస్టర్ కొదమల ఎలైజాకు గౌరవ డాక్టరేట్



**గుడివాడ, మేజర్ న్యూస్:** సికింద్రాబాద్ లోని హౌస్ ఆఫ్ జీసస్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవంలో క్రైస్తవ మిషనరీగా అనేక సేవలు అందజేసి డైస్ప్రింగ్ తియాలాజికల్ నేషనల్ ఇండిపెండెంట్ బిషప్ విశ్వవిద్యాలయం అమెరికాకు చెందిన బిషప్ కాట్రగడ్డ మార్టిన్ గుడివాడ ప్రార్థనా మందిరం దైవజనులు రెవ. కొదమల ఎలైజా గౌరవ డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రతినిధులు క్రిస్టియన్ మైనార్టీ సెల్ జోనల్ ఇన్చార్జి కేజే విక్టర్ పాల్, సంఘ నాయకులు ఎలైజాను అభినందించారు.

## ఏపీ ఎన్జీవో నేతలకు పోలీసుల నోటీసులు





**గుడివాడ, మేజర్ న్యూస్:** ఉద్యోగ వర్గాల సమస్యలపై ఏపీ జేఏసీ చలో విజయవాడ పిలుపు ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే. సదరు ఛలో విజయవాడ కార్యక్రమానికి ప్రభుత్వ, పోలీస్ అనుమతులు లేవని, ఈ కార్యక్రమంలో పాల్గొన్నా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా బాద్యుల గుదురు అంటు గుడివాడ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫరీద్ భాష, జి రాజేంద్ర ప్రసాద్, ఇతర ఉద్యోగ సంఘాల నేతలకు శనివారం సాయంత్రం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రజా స్వామ్య బద్ధంగా, తమ అవేదనను వ్యక్తం చెయ్యకుండా పోలీసులు అడ్డుకోవడం దారుణమని ఉద్యోగ సంఘాల నాయకులు మండిపడ్డారు.

# విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి







**సీమ్యాట్ డైరెక్టర్ వి.ఎన్.మస్తానయ్య, ఎన్టీఆర్ డీఈవో యు.వి.సుబ్బారావు**

**విజయవాడలో జీడీఈటీ మున్సిపల్ హైస్కూలుకు పుస్తకాలు బహూకరించి ఎన్ఆర్ఐ వాసవీ అసోషియేషన్**

ఎన్టీఆర్ జిల్లా, మేజర్ న్యూస్ : విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు విజ్ఞాన సంబంధిత పుస్తకాలు కూడా చదవడం వల్ల మేథో సంపత్తి పెరుగుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని సీమ్యాట్ డైరెక్టర్ వి.ఎన్.మస్తానయ్య అన్నారు. శనివారం విజయవాడ పట్టణంలోని ఎన్ఆర్ఐ వాసవీ అసోషియేషన్ జీడీఈటీ మున్సిపల్ హైస్కూలుకు పుస్తకాలు బహూకరించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఎన్ఆర్ఐ వాసవీ అసోషియేషన్' నిర్వహిస్తున్న 'పుస్తక మిత్ర' కార్యక్రమంలో భాగంగా దాదాపు 50 వేల రూపాయలు విలువ చేసే వివిధ రంగాలకు చెందిన తెలుగు, ఇంగ్లీషు, హిందీ పుస్తకాలు, రూ. పది వేలు నగదు బీరువాల కోసం అందజేశారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇష్టంగా ఇంటికి తీసుకెళ్లి చదువుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలను, తరగతి గదులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు దగ్గరవుతుండటం వల్ల ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికబద్ధంగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 'ఎన్ఆర్ఐ వాసవీ అసోషియేషన్' గ్రూప్ డైరెక్టర్ పల్లవిశ్రీరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, వరంగల్ నిట్ విశ్రాంత కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ రామారావు, సౌత్ ఇండియా నయా తాలీమ్ సభ్యులు సీపీ ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారులసంఘం 2024 రాష్ట్ర డైరీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రితో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులన్నీ అర్హులైన వీఆర్వోలతో అడ హాక్ ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఈ మధ్యకాలంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అడహాక్ ప్రమోషన్ ద్వారా అక్కడున్న ఖాళీలను అర్హులైన విఆర్ఓలతో భర్తీ చేయడం జరిగిందని, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో ఉన్న ఖాళీలను కూడా అర్హులైన వీఆర్వోలతో భర్తీ చేయాలని కోరారు. అలాగే సర్వే ఎగ్జామ్ లో ఫెయిల్ అయిన గ్రేడ్ 2 విఆర్వోలకు, ప్రొబిషన్ డిక్లేర్ చేసే విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు. రెవిన్యూ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాల లక్ష్మీనారాయణ, వాడ్రేవు ప్రసన్న, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం బాపూజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మా మద్దతు టీడీపీకే

**విజయవాడ మేజర్ న్యూస్ :** చంద్రబాబు పాలనలో ఎక్కడా ముస్లింల ఆత్మగౌరవానికి భంగం కలగలేదని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షబ్లీ అన్నారు. శనివారం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముస్లింలు, మైనార్టీ వర్గాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. ముస్లింలపై జరుగుతున్న దాడులు, మైనార్టీల అభివృద్ధిపై నాయకులు చర్చించారు. 2024 ఎన్నికల్లో టీడీపీకు సహరించాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఫరూక్ షిబ్లి మాట్లాడుతూ సెక్యూలర్‌కు మారు పేరు చంద్రబాబు అని చెప్పారు. గత 5 ఏళ్లలో టీడీపీ, బీజేపీతో పొత్తులో ఉన్నా కూడా ముస్లింల అభివృద్ధిని ఎక్కడా విస్మరించలేదన్నారు. తాము బీజేపీతో లేమని అంటునే ముఖ్యమంత్రి జగన్ అంతర్గతంగా ఆ పార్టీకు మోకరిల్లుతున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో ఏపీ వ్యాప్తంగా ఇప్పటి వరకు ముస్లింలపై 107 దాడులు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు చేస్తున్న దాడులను తాము ప్రశ్నిస్తుంటే అక్రమ కేసులు పెడుతున్నారని విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్సీ, సీఏఏ బిల్లులకు చంద్రబాబు వ్యతిరేకంగా గళం విప్పాలని కోరారు. తమ హక్కుల సాధన, అభివృద్ధి కోసమే టీడీపీకు మద్దతు ఇస్తున్నామని ఫారూఖ్ షబ్లీ స్పష్టం చేశారు.

### టీడీపీ, జనసేన మొదటి లిస్ట్‌లో

## నియోజకవర్గ ప్రస్తావనే లేదు

**కార్యకర్తలలో ఆందోళన.. మండలిలో ఆనందం**



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శనివారం తెలుగు దేశం, జనసేనల అభ్యర్థుల మొదటి లిస్ట్ ప్రకటించడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఒక పక్క ఆందోళన చెందుతుండగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాత్రం మొదటి లిస్ట్‌లో నా పేరు ప్రకటించనందుకు మహానందంగా ఉన్నానని, పం జరంలో నుండి బయటకు వచ్చిన పక్షిలాగా స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పొందినట్లు ఉందని, దయచేసి నాయకులు, కార్య కర్తలు ఇది గమనించి వ్యవహరించాలని, నా ఆలోచనలు నేను నమ్మిన సిద్ధాం తాలు మీకు తెలుసు. పదవుల కోసం పుట్టలేదు. పదవులు లభించినప్పుడు ప్రజలకు మేలు చేయడానికి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్ని స్తానని ఫేస్‌బుక్ ద్వారా సమాచారం అందిం చారు. ఆ పదవులు అడ్డుపెట్టుకుని దోచుకోవడం, దాచుకోవడం లేదని, రాజకీయాలు మన కళ్ళముందే మారిపో యాయి. డబ్బు రాజకీయాలకు ప్రధానం అయ్యిందని ఓటర్లను కొనుగోలు వస్తువులుగా రాజకీయ పక్షాలు భావిస్తున్న తరుణంలో ధనవంతుల కోసం అన్వేషిస్తున్న తరుణంలో నా లాంటి వ్యక్తి ఎన్నికల్లో నిలబడాలని భావించడం కూడా సమంజసం కాదని పరిస్థితులను కార్యకర్తలు, ప్రజలు అర్ధం చేసుకుని దయచేసి వేరే విధంగా ఆలోచించవద్దని సూచించారు.

## సంఘ అభ్యున్నతికి కృషి చేయండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఇప్పటి వరకూ ఏపీ జేఏసీ అమరావతి యన్ టి ఆర్ జిల్లా చైర్మన్ గా ఉన్న డి. ఈశ్వర్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నిక కావడంతో ఖాళీ అయిన ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ పదవి, వైస్ చైర్మన్ గా ఉన్న కె. రమాదేవి పదోన్నతి పై వేరే జిల్లా కు బదిలీపై వెళ్లడంతో ఖాళీ అయిన వైస్ చైర్మన్ పదవి, ఖాళీగా ఉన్న రెండు వైస్ చైర్మన్ పదవులను కో ఆప్షన్ ద్వారా ఎన్నుకునేందుకు విజయవాడ రెవిన్యూ భవన్ లో శనివారం ఏపీ జేఏసీ అమరావతి ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యవర్గ సమావేశములో బత్తిన రామకృష్ణ ఏపీ జేఏసీ అమరావతి, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్‌గా కోటేశ్వరి వైస్ చైర్మన్ 1 గా, శ్యాం సురేంద్ర వైస్ చైర్మన్ - 4గా, రాజేష్ వైస్ చైర్మన్ - 5గా కో ఆప్షన్ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హాజరై నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్, వైస్‌చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలుపుతూ సంఘ అభ్యున్నతికి, సంఘానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి ఎన్టీఆర్ జిల్లా అసోసియేట్ చైర్మన్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ వై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇసుక దోపిడీకి సహకరిస్తున్న అధికారులకు శిక్షలు తప్పదు



**గన్నవరం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు చేస్తున్న ఇసుక దోపిడీకి సహకరిస్తున్న జిల్లా కలెక్టర్లు ఇతర అధికారులకు శిక్షలు తప్పవు అని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ హెచ్చరించారు. రాష్ట్రంలో వైసిపి నాయకులు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించి మరీ తమ ఇష్టం వచ్చినట్లు జీవనదుల్లోని ఇసుకను దోచుకుంటు న్నారని శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలోని ఒక్కో రీచ్ నుంచి రోజుకు 2 వేల టన్నులు ఇసుకను ఇతర రాష్ట్రాలకు, ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రప్రభుత్వ అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ సుప్రీంకోర్టులో ఇచ్చిన నివేదిక ప్రకారం రాష్ట్రములో భారీస్థాయిలో ఇసుక దోపిడీ జరుగుతుందన్న విషయం స్పష్టమైందన్నారు. ఇసుక దోపిడీ దారులకు సహకరిస్తున్న అధికారులు అందరూ జైలుకు వెళ్లక తప్పదన్నారు. చేతిరాతతో దొంగ బిల్లులు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారని నిబంధనలకు పాతర వేసి రాష్ట్రంలోని సహజ వనరులు దోచుకు తింటున్నా రని ఆరోపించారు. తమ దోపిడిని ప్రశ్ని స్తున్న పౌరులపై కేసులు పెట్టడంతో పాటు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమరావతిలో ఈనాడు విలేఖరి పైన ఇదే రీతిగా దాడి చేశారని పత్రిక స్వేచ్ఛను కూడా అడ్డుకుంటున్నారని వైసిపి నాయకులు పై నిప్పులు చెరిగారు. ఇంత జరుగుతున్న జిల్లా కలెక్టర్లు రాష్ట్రంలో ఇసుక దోపిడీ జరగ టం లేదని నివేదికలు ఇవ్వటంతో ఇప్పుడు వారి మెడకు చుట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వపాలకుల ఇసుక దోపిడీ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 130 మంది భవ నిర్మాణ కార్మికులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక దోపిడి ద్వారా సంపాదించిన డబ్బులతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. వైసిపి నాయకులు ఎన్ని కుయుక్తులు పనినా రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతు తో టిడిపి-జనసేన అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు.